
నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం
1-8-2024
పేజీలు 6
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


### స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఉప ఎన్నికకు

# మోగిన నగారా

**-తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్ -స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ -యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశాలు -ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి -వెబెక్స్ ద్వారా జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించిన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచే ఉమ్మడి విశాఖ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లో ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వెబెక్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్, ప్రవర్తన నియమావళి తదితర అంశాలపై జిల్లా అధికారులకు వివరించారు.

**ఆగస్టు 6 నుంచి నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం**

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆగస్టు 6 వ తేదీన నోటిఫికేషన్ వెలువడుతుందని , ఆగస్టు 13వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన అన్నారు. 14 వ తేదీన స్క్రూటినీ , 16 న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ జరుగునని వివరించారు. ఆగస్టు 30 వ తేదీన ఉదయం 8 గం. నుండి సాయంత్రం 4 గం. వరకు పోలింగ్ ఉంటుందని, సెప్టెంబర్3 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని ఆయన వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులందరూ ఎన్నికల ప్రవర్తన మిగతా 2లో

### స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ

# ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**నిబంధనల ననుసరించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి -గతంలో ఉన్న పేరెంట్స్ కమిటీని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీగా మార్పు -ఎం.ఈ.ఓ లు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ స్పష్టీకరణ**



2 లో

# స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాద ఘంటికలు

**ఆదుకోవాలని ఎంపీ భరత్‌కు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతల లేఖ**



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ముడిసరకు లేక, నిధులు రాక ఇక్కట్లు పడుతోందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు నేతలు వరసాల శ్రీనివాసరావు తదితరులు బుధవారం లేఖ రాశారు. నష్టాలొస్తున్న విశాఖ ఉక్కును చూసి ఉద్యోగులు, కార్మికుల కుటుంబాలు మరింత ఆందోళన చెందుతున్నాయన్నారు. గత ఆరు నెలలుగా సమయానికి జీతాలు కూడా ఇవ్వలేకపోతోందని గుర్తు చేశారు. ఇదిలా ఉంటే ముడి సరకు పరిస్థితి మరింత దారుణంగా ఉందని, ఈ నెల 31వరకు విదేశీ కోకింగ్ కోల్ 10వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉందని, బాయిలర్ కోల్ మరో రెండ్రోజుల్లో అయిపోతోందని, పీసీఐ కోల్, హార్డ్ కోల్, సాఫ్ట్ కోల్ పరిస్థితి కూడా అదే పరిస్థితి అని నేతలు హెచ్చరించారు. అదే విధంగా బ్లాస్ట్ ఫర్నేస్ నాలుగైదు రోజుల్లో ఆపేయాల్సి వస్తోందని, ఐరన్ ఓర్ అందుబాట్లో ఉండే పరిస్థితి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నేతలు భరత్‌ను కోరారు. బ్లాస్ట్ ఫర్నేస్, కోక్ ఓవెన్‌లు మూత పడకుండా చూడాలని, ఇప్పటికే మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌ల్లో ఒకటి ఆగిపోయిందని, మిగతా రెండు కూడా అటో ఇటో అన్నట్టుందని నేత వరసాల శ్రీనివాసరావు తెలియజేశారు. గతంలో మాదిరి సెయిల్ నుంచి ముడిసరకు వచ్చేలా చూడాలని, ఆ మేరకు స్టీల్ మంత్రిత్వ శాఖతో యుద్ధ ప్రాతిపదికన చర్చించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు ఎంపీ శ్రీభరత్‌కు విజ్ఞప్తి చేశారు.

# కాలుష్యంపై పోర్టు కదలిక

**-దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ చొరవతో కదిలిన యంత్రాంగం -ఓల్డ్ సిటీ గ్రీన్ సిటీ కాబోతుందన్న పోర్టు ఛైర్మన్ హామీ -త్వరలో ఉప ఉప ముఖ్యమంత్రి పవన్ వస్తారన్న ఎమ్మెల్యే**



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గం ఏర్పడిన తరువాత నియోజకవర్గ సమస్యలపై మొట్ట మొదటి సారిగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పోర్టు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో తిష్ట వేసి ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే పోర్టు అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక ఇప్పటికే దక్షిణ నియోజకవర్గంలో పోర్టు కాలుష్యంపై ఇటీవలెనే దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్ గళం విప్పారు. కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి , పర్యావణ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్పందించి తాను కూడా నియోజకవర్గంలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో ప్రకటనతో పోర్టు అధికారుల్లో సైతం చలనం వచ్చింది. దీంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఓ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని పోర్టు బోర్డు రూంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ముఖ్యంగా వన్ టౌన్ ప్రాంతంలోని పలు సమస్యలను గౌరవ శాసన సభ్యులు పోర్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎస్ ఆర్ కాలువ చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొందని వెంటనే ఆ పరిసరాలను క్లీన్ చేయించాలని ఆయన పోర్టు అధికారులను కోరారు. అంతే కాకుండా కాలువ చుట్టూ పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అపరిశుభ్ర వాతావరణంతో దోమలు వ్యాపిస్తున్నాయని పరిసర ప్రాంతాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా ఉంటున్నారని ఎమ్మెల్యే సమస్యను వెలుగులోకి తీసుకువచ్చారు. అంతే కాకుండా పోర్టు కాలుష్యం వల్ల తన నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యం బారిన పడుతన్నారని అందువల్ల వెంటనే అక్కడి ప్రజలకు ఆరోగ్య సదుపాయాలను అందించేలా హెల్త్ క్యాంపులను నిర్వహించాలని సూచించారు. భారీ వాహనాల రాకపోకల వల్ల వన్ టౌన్ ప్రాంతంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంకటేశ్వర స్వామీ ఆలయానికి వెళ్లేందుకు పెద్ద వయసు వారు ఇబ్బందులు పడుతున్నందున ఒక లిఫ్ట్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. దీంతో పాటుగా వన్ మిగతా 2లో

### మీ క్రమ శిక్షణ, అంకిత భావమే

# ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం

**-ఆత్మీయ వీడ్కోలు సభలో -విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ -ఉద్యోగ విరమణ చేసిన దిశ డిఎస్పీ, బొబ్బిలి సర్కిల్ ఇన్స్పెక్టరు మరియు విజయనగరం రూరల్ హెడ్ కానిస్టేబులు**



**విజయనగరం క్రైమ్, జూలై 31, మేజర్‌న్యూస్:** సుదీర్ఘకాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన (1) దిశ పోలీసు స్టేషను డిఎస్పీ టేకి మోహనరావు (2) బొబ్బిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సేపాన మిగతా 2లో

# గంజాయి నిందితులను అరెస్టులు చేయాలి




**ఎస్పీ ఎం దీపిక**

**అనకాపల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నిందితులను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ ఎం. దీపిక పాటిల్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన, ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, 174 సీఆర్పీసీ కేసులు, గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా సమీ క్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారుల నుండి తెలుసుకొని త్వరితగతిన దర్యాప్తు చేయుటకు పలు సూచనలు చేశారు. గంజాయి అక్రమ రవాణా జరిగే ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు జిల్లాల నుండి ఏజెన్సీ ప్రాంతం వైపు నుండి వివిధ మార్గాల్లో గంజాయి అక్రమ రవాణాను గుర్తించడం, ఇంటిలిజెన్స్ సమాచారాన్ని సేకరించి ఆకస్మిక, డైనమిక్ వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ఫార్వర్డ్, బ్యాక్ వర్డ్ లింకులను గుర్తించి, గంజాయి అక్రమ రవాణా కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను అరెస్టులు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా కేసుల్లో పోలీస్ సిబ్బంది పాత్ర ఉన్నట్లు విచారణలో వెల్లడైతే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, బాలికల పై జరిగే నేరాలు పట్ల పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని, దర్యాప్తును సమగ్రంగా నిర్వహించి కోర్టులో శిక్షలు పడే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నేరాలు నియంత్రించేందుకు పగలు, రాత్రి గస్తీలను ముమ్మరం చేయాలని బ్యాంకులు, ఏటీఎంలు వద్ద తనిఖీలు నిర్వహించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు నేరాలు పట్ల సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన మిగతా 2లో

### స్థాయి సంఘం

# నామినేషన్లు అన్నీ సక్రమమే

**జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్**



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. బుధవారం స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన అభ్యర్థుల నామినేషన్లను అన్నిటినీ పరిశీలించగా అన్ని సక్రమముగా ఉన్నాయని, స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామినేషన్లు అన్నీ అర్హత పొందాయని పేర్కొన్నారు. ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తవుతుందని, ఆగస్టు7 వ తేదీన ఎన్నికలు నిర్వహించడం, అదేరోజు ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని కమీషనరు పేర్కొన్నారు.

# రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం

**విశాఖ రైల్వే జోన్ సాధన సమితి ప్రతినిధులతో సీఎం చంద్రబాబు**



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం విశాఖ రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ జేవీ సత్యన్నారాయణ మూర్తి, సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎ. వనజ, రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, జి ఓబులేసులు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును బుధవారం ఆయన ఛాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరిత గతిన పూర్తి చెయ్యడంతో పాటు మిగతా 2లో

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల

# పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**- డిస్ట్రిక్ట్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మీటింగులో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి సంబంధిత అధికారులంతా ప్రత్యేక చొరవ చూపాలని, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పరిహారం చెల్లింపు విషయంలో జాగురూకత వహించాలని, నిర్ణీత కాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఇతర అధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం ఉదయం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టుపై డిస్ట్రిక్ట్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించారు. కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు గత సమావేశంలో చర్చించి తీసుకున్న చర్యల గురించి వివరించారు. ఇప్పటి వరకు అండర్ ఇన్వెస్టిగేషన్ లో 138 కేసులు, కోర్టు ట్రైల్ మిగతా 2లో

### ప్రజా పంపిణీ వ్యవస్థను

# మరింత బలోపేతం చేయాలి

**జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్**

**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు, నోడల్ ఏజెన్సీలకు సకాలంలో సరకులు అందజేయాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. కలెక్టరేట్ వీసీ హాలులో ఈ మేరకు వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో బుధవారం ఉదయం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలకు, వసతి గృహాలకు, మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి పాఠశాలలకు సరఫరా అవుతున్న సరకుల గురించి, ఎండీయూ వాహనాల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్న సరకుల గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా అవసరాలకు, ఇతర ఏజెన్సీ నిర్వాహకులకు నాణ్యమైన సరకులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ సరకులు తప్పుదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ మిగతా 2లో



# పెట్రోల్ బంక్‌లో యువకుడి హల్ చల్



2 లో

**పోలీసులపై కోపం అంటూ సిగిరెట్ లైటర్‌తో హడావుడి**

### సుందరంగా వీఎంఆర్‌డీఏ

# సందర్శనీయ స్థలాలు

**-దుకాణాల నుంచి అద్దె వసూళ్లకు చర్యలు**
**-మెట్రోపాలిటన్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన**




2 లో


**విలేకరులు కావలెను**
బడుగు, బలహీన వర్గాల ఐక్యతాగళాన్ని 'కలం'తో వినిపిస్తూ..
సంచలన దినపత్రికగా వెలుగొందుతున్న
నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు విలేకరులు కావలెను.
ఉమ్మడి విశాఖ జిల్లాలో ఖాళీగా వున్న మండలాల్లో పనిచేసేందుకు
ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను.
ఖాళీగా వున్న మండలాలు ఇవి...
గాజువాక, ములగాడ, పెదగంట్యాడ, అగనంపూడి,
లంకెలపాలెం, అచ్యుతాపురం, నక్కపల్లి, ఎస్ రాయవరం,
మాకవరపాలెం, కొయ్యూరు, నాతవరం, చింతపల్లి
ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్రదించాల్సిన నెంబర్లు:
7207720737, 7013546540,
9848238376
సూర్య డోర్ నెం. 50-109-4, ఈనాడు పాత కార్యాలయం గేటు ఎదుట రోడ్డు
సీతమ్మధార, విశాఖపట్నం- 530013

# స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**విజయనగరం, జూలై 31, మేజర్‌న్యూస్:** స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఈ ఎన్నికలను మార్గదర్శకాలను అనుసరిస్తూ ప్రశాంతంగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణను ఎం.ఈ.ఓ లు, లా అండ్ ఆర్డర్ అంశాలను తహసిల్దార్లు పర్యవేక్షిన్చాలన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ ఎం.ఈ.ఓలకు, తహసిల్దార్లకు పలు సూచనలు జారీ చేసారు. ఎన్నికల నోటిఫికేషన్ సర్క్యులర్ ను అన్ని పాఠశాలలకు బుధవారమే చేరాలని, సాయంత్రానికే హెచ్.ఎం లకు అందినట్లు గా ఎం.ఈ.ఓ లు అక్నోలెజ్మెంట్ లు అందజేయాలని ఆదేశించారు. రాష్ట్రం లోని అన్ని జిలా విద్యా శాఖాధికారులు విద్యా హక్కు చట్టం ప్రకారం పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కులోని సెక్షన్ 21 ప్రకారం ఎన్నుకోబడిన సంస్థ పేరు పేరెంట్ కమిటీ కి బదులుగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అనే పదాన్ని ఉపయోగించాలని పాఠశాల విద్యా సఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆగష్టు 1 న ఉదయం 10 గంటలకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. అదే రోజున ఓటర్ల జాబితాలను పాఠశాల, గ్రామ సచివాలయము, పంచాయతి కార్యాలయాల వద్ద నోటీసు బోర్డు ల పై డిస్ప్లే చేయాలన్నారు. 5 వ తేదీన ఉదయం 9 నుండి 1 గంట వరకు ఓటర్ జాబితాల పై అభ్యంతరాలు ఉంటె పరిష్కరించి అదే రోజు సాయంత్రానికి ఫైనల్ ఓటర్ల జాబితాలను పబ్లిష్ చేయాలన్నారు. ఆగష్టు 8వ తేదీన ఉదయం 7 గంటల నుండి 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. మధ్యాహ్నం 1.30 నుండి 2 గంటల వరకు వైస్ చైర్మన్, చైర్మన్ ఎన్నిక జరపాలని 2 గంటలకు ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం జరపాలని, 3 నుండి 3.30 గంటల మధ్య తొలి సమావేశం నిర్వహించి మీటింగ్ మినిట్స్ ను పంపాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియ సజావుగా జరిగేలా చూడలని తహసిల్దార్లకు, ఎం.ఈ.ఓ లకు ఆదేశించారు. ఎన్నికల అధికారిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వ్యవహరిస్తారని, ఎన్నికైన సభ్యుల కాల మరిమితి రెండేళ్ళు ఉంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టరేట్ నుండి సంయుక్త కలెక్టర్ కార్తీక్, డి .ఈ.ఓ ప్రేమ కుమార్ పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌లో యువకుడి హల్ చల్

**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** పెట్రోల్ బంక్‌లో ఓ యువకుడు సిగిరెట్ లైటర్‌తో హల్‌చల్ చేయడం బుధవారం విశాఖలోని సింహాచలం గోశాల ప్రాంతంలో సంచలనం రేకెత్తించింది. తన సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తానంటూ పాత గోశాల పెట్రోల్ బంక్ వద్ద కొద్దిసేపు అటూఇటూ తిరుగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. సదరు యువకుడ్ని నిలువరించేందుకు స్థానికులు విశ్వ ప్రయత్నం చేశారు. తన వద్ద లైటర్ ఉండడంతో ఎవరూ ఆయన వద్దకు వెళ్లేందుకు సహాసం చేయలేదు. పైగా అదే సమయంలో అక్కడ పెట్రోల్ అన్‌లోడిరగ్ అవుతోందని స్థానికులు తెలిపారు. పెట్రోల్ బంక్ సిబ్బంది కూడా తామున్న చోటు నుంచి బయటికి వచ్చేశారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని, యువకుడ్ని అదుపులోకి తీసుకుని, విచారిస్తున్నారు. మొత్తానికి ఆ వీడియో మాత్రం హల్‌చల్ చేస్తోంది. తనను పోలీసులు మోసగించారని, పోలీస్ సిబ్బంది తీరు వల్ల తాను విసుగెత్తిపోయానని, పోలీసులపై కోపంతోనే తానిలా వ్యవహరించాల్సి వస్తోందని సదరు యువకుడు చెప్పుకొచ్చాడు. వివరాలు తెలియాల్సి ఉంది.

# సుందరంగా వీఎంఆర్‌డీఏ సందర్శనీయ స్థలాలు

**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** వీఎంఆర్‌డీఏకు చెందిన అన్ని సందర్శనీయ స్థలాల్లోనూ పాడైన పరికరాలను బాగు చేసి త్వరితగతిన వినియోగింలోకి తేవాలని మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని ఎంవీపీ హెల్త్ ఎరేనాను అన్ని విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. పాడైన విషయ సూచికలను, విద్యుద్దీపాలను మార్చడం చేయాలన్నారు. సందర్శకులకు తగిన త్రాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను కల్పించాలని సూచించారు. అనేక చెట్ల కింద పడిన వృక్ష వ్యర్థాలను సాధ్యమైనంత త్వరగా తరలించాలని, అలాగే పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలపై అధికారులకు తగిన ఆదేశాలను జారీ చేశారు. అక్కడి నుంచి కైలాసగిరి, సిరిపురంలోని బాలల ప్రాంగణం, వైశాఖి జల ఉద్యానవనం అదేవిధంగా సీతమ్మధార, ఎంవీపీలలో సంస్థకు చెందిన దుకాణ సముదాయాలను కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి దుకాణదారుల నుంచి బకాయిలను సకాలంలో వసూలు అయ్యేవిధంగా సూచనలు చేశారు. ఖాళీగా ఉన్న వాణిజ్య సముదాయాల కేటాయింపునకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో కార్యదర్శి కీర్తి, డీఎఫ్ఓ శాంతి స్వరూప్, చీఫ్ ఇంజనీర్ భవానీ శంకర్, ఎస్ఈ బలరామరాజు రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శార్వాణి, కార్యనిర్వాహక ఇంజినీర్లు రాజు, రామరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ మురళీ కృష్ణ, సహాయక ఇంజినీర్ హసీనా బేగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఉప ఎన్నికకు మోగిన నగారా

(మొదటి పేజీ తరువాయి)

నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందిగా ఆయన కోరారు.

**ఎం సి సి కోడ్ నిబంధనలు తక్షణం అమలుకు చర్యలు**

కోడ్ అమలులోకి వచ్చినందున వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని చెప్పారు. బస్సులపై, బస్ స్టేషన్లలో, పబ్లిక్ ప్రదేశాల్లో ఉన్న అనధికార రాజకీయ పరమైన ప్రకటనలు, ఇతర చిత్రాలను తొలగించాలన్నారు. ప్రభుత్వ వెబ్ సైట్లలో ఉన్న రాజకీయ పరమైన ఫోటోలను కూడా తొలగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతంలో జివిఎంసి, గ్రామీణ స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి ఎంసిసి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలు, వాహనాలు వినియోగం, ఎన్నికల వ్యయం, ప్రొటోకాల్ కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికలతో సంబంధం ఉన్న ఏ ఒక్క అధికారి జిల్లాలో గాని ఇతర జిల్లాల్లో గాని రాజకీయ నాయకులకు సంబంధించిన ఎటువంటి సమావేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ హాజరు కాకూడదని అన్నారు. స్థానిక సంస్థల సభ్యులు ఎటువంటి రాజకీయ సమావేశాలు నిర్వహించకూడదని అత్యవసర సమావేశాలకు మాత్రం జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతితో నిర్వహణ చేయవచ్చునని కలెక్టర్ పేర్కన్నారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గాని ఓటర్లను ప్రభావితం చేసే విధాన ప్రకటనలు, కార్యక్రమాలు ఎన్నికలు పూర్తయ్యే వరకు చేయరాదని తెలిపారు. మంత్రులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత ప్రయాణాలకి సైరన్ కలిగిన ప్రభుత్వ వాహనాలను , పైలెట్ వాహనాలను గాని వినియోగించకూడదని అన్నారు. ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి ఎన్నికల ప్రకటనల కోసం అభ్యర్థులు ముందస్తు అనుమతి తప్పనిసరి అని అన్నారు. ప్రకటన ధృవీకరణ , ప్రచార వ్యయ పర్యవేక్షణ, టెలివిజన్ ఛానెల్‌లు / కేబుల్ నెట్‌వర్క్, ప్రైవేట్ ఎఫ్.ఎం ఛానెల్‌లు, సినిమా హాల్స్, పబ్లిక్ ప్లేస్‌లో ఆడియో-విజువల్ డిస్‌ప్లేలతో సహా, ఫోన్‌లో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బల్క్ వాయిస్ మెసేజ్‌లు మరియు సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా యొక్క ఇతర మోడ్‌లకు వర్తించే చట్టపరమైన నిబంధనలు కూడా జిల్లా మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ అనుమతితో మాత్రమే నిర్వహించాలన్నారు. సామాజిక పెన్షన్లు పంపిణీ అధికారులు మాత్రమే చేయాలి ప్రభుత్వ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తిస్థాయిలో అధికారులు సమక్షంలో మాత్రమే జరగాలని , రాజకీయ నాయకులు ఇతర స్థానిక సంస్థల సభ్యులు ప్రమేయం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టత నిచ్చారు. ప్రతి మండలంలో వీడియోగ్రఫీ టీములు ఏర్పాటు చేయాలని, అనధికార డబ్బు , మద్యం తరలింపు పూర్తిస్థాయిలో అరికట్టాలని అధికారులు ఆదేశించారు. అధికారులందరూ ఎన్నికల నియమావళి నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ వెబెక్స్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్,. జీవీఎంసీ, రెవెన్యూ, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మీ క్రమ శిక్షణ, అంకిత భావమే ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

తిరుమలరావు (3) విజయనగరం రూరల్ హెడ్ కానిస్టేబులు పాండ్రంకి వాసుదేవరావు లకు జిల్లా పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో తే. 31-07-2024 దిన ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. ఈ "ఆత్మీయ వీడ్కోలు" కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - పోలీసుశాఖకు మంచి సేవలందించి నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న డిఎస్పీ టేకి మోహనరావు, సిఐ తిరుమలరావు, హెచ్సీ వాసుదేవరావులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు విధులను నిర్వహించడంలో క్రమ శిక్షణ, అంకిత భావంతో పని చేసి, ఇతర పోలీసు ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. పోలీసు ఉద్యోగంలో ప్రతీ రోజూ ఒక కొత్త రకమైన సవాలు ఎదురవుతునే ఉంటుందని, వాటిని సమయస్ఫూర్తితో ఎదుర్కొని, సవాళ్ళును అధిగమించాల్సి ఉంటుందన్నారు. గతంలో జిల్లాలో మావోయిస్టుల ప్రభావం తీవ్రంగా ఉండేదని, జిల్లాలో పని చేసిన అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పని చేయడం వలన నేడు జిల్లాలో మావోయిస్టుల ప్రభావం కనుమరుగైందన్నారు. మావోయిస్టు కార్యకలాపాలను నియంత్రించుటలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వహించడంలోను, వారి పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలోను వారి భాగస్వామ్యుల పాత్ర ఎనలేనిదన్నారు. ఉద్యోగ విరమణ తరువాత పోలీసు ఉద్యోగులు తమ సమయాన్ని తమ ఆరోగ్యంపైనా, కుటుంబ సభ్యులతో గడిపేందుకు వెచ్చించాలని జిల్లా ఎస్పీకోరారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులు తమ సర్వీసులో ఎదురైన అనుభవాలను, విలువైన సలహాలను పోలీసుశాఖకు అందించాలన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ భరోసా కల్పించారు. అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన డిఎస్పీ టేకి మోహనరావు, సిఐ తిరుమలరావు, హెచ్సి వాసుదేవరావు దంపతులను పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ సాలువలు, పూలమాలలు, పండ్లు, గిఫ్ట్, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి, "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. అదే విధంగా జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరుపున జిల్లా ఎస్పీ జ్ఞాపికలను, చెట్లను అందజేసారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసు ఉద్యోగులు వారి. సర్వీసులో సహకరించిన అధికారులకు, సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుశాఖ తరుపున ఎస్పీగారు తమకు "ఆత్మీయ వీడ్కోలు" ను పలకడం, సన్మానించడం తమ జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా ఎస్పీగార్కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) అస్మా ఫర్హీన్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం.సోల్మన్, డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐ ఇ.నర్సింహమూర్తి, దిశ సిఐ బి. నాగేశ్వరరావు, పోలీసు కంట్రోల్ రూం సిఐ సిహెచ్.రాజశేఖర్, ఆర్బలు గోపాల నాయుడు, భగవాన్, రమేష్ కుమార్, పోలీసు అసోసియేషను అడహక్ సభ్యులు కె.శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మద్యం తాగి వాహనం నడిపితే రూ.10వేల జరిమానా

## -13 మందికి జరిమానా విధించిన అనకాపల్లి 13వ ఎంఎంకోర్ట్ -కౌన్సెలింగ్ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని పోలీసులెంతగా కట్టడి చేస్తున్నా జనం వినడం లేదు. దీంతో మందుబాబుల్లో మార్పు తీసుకు వచ్చేందుకు కోర్టు రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తోంది. ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు డీఎస్పీ ఎస్.అప్పలరాజు సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పైడపు నాయుడు వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 13మంది పట్టుబడగా వారిపై కేసులు నమోదు చేసి అనకాపల్లిలోని 13వ ఎంఎం కోర్టులో బుధవారం ప్రవేశ పెట్టారు. న్యాయమూర్తి బీవీ విజయలక్ష్మి వాహనదారులొకొక్కరికీ రూ.10వేల చొప్పున మొత్తం రూ.1.30లక్షల జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాల్ని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లాలోని ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాల్ని కచ్చితంగా పాటించాలని లేదంటే భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పైడపు నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం ప్రమాదకరమని, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందంటూ వాహనదారులకు కౌన్సెలింగ్ చేశారు.



తాడేపల్లిలో బుధవారం మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, ఎఎన్ బీచ్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సీఎంఎ జహీర్ అహ్మద్, ఆయన తనయుడు మక్సూద్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు.
(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)

# సీజీఎం రామకృష్ణ సేవలు ప్రశంసనీయం



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ఏపీఈపిడిసిఎల్ హెచ్‌ఆర్డీ సిజిఎంగా పదవీవిరమణ చేసిన ఎం.రామకృష్ణ ని బుధవారం కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ ఫైనాన్స్ హెచ్‌ఆర్డీ డైరెక్టర్ డి. చంద్రం సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆయన సేవలను కొనియాడుతూ రామకృష్ణ 35 సంవత్సరాల పాటు అంకిత భావంతో, నిబద్ధతతో సేవలందించారని, హెచ్‌ఆర్ డిపార్ట్మెంట్ లో సమర్ధవంతంగా పని చేసారన్నారు. కార్యక్రమంలో సంస్థ సిజిఎంలు వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, జె.శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, పి.శ్రీనివాస్, ఎస్.హరిబాబు, ఎన్.వి.రమణమూర్తి, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొని రామకృష్ణ ని ఘనంగా సన్మానించారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల

# పరిష్కారానికి ప్రత్యేక చొరవ

(మొదటి పేజీ తరువాయి)

రన్ లో 699 కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. పలు అంశాలపై స్పందించిన కలెక్టర్ ఆయా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఎస్సీ, ఎస్టీలపై జరగబోయే దాడులను, ఇతర చర్యలను ముందుగానే పసిగట్టి నివారించాలని పేర్కొన్నారు. సివిల్ రైట్స్ పై ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా అవగాహన కల్పించాలని, వారు నివాసముండే చోటుకు అధికారులు వెళ్లి ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. కేసుల పరిష్కారంలో, పరిహారం చెల్లింపులో బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఇటీవల కాలంలో అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యల వల్ల కేసులు తగ్గుముఖం పడుతున్నాయని, ఈ పరిస్థితి మరింత మారాల్సి ఉందని పేర్కొన్నారు. పోలీసు శాఖ పరిధిలో, కోర్టుల పరిధిలో ఉన్న కేసులను పరిష్కరించే దిశగా సంబంధిత విభాగాల అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు పరిధిలో ఉన్న కేసులపై దృష్టిసారించాలని, సంబంధిత విభాగాల అధికారులకు సహకారం అందించాలని చెప్పారు. కేసుల విషయంలో కుల ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించి తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తప్పు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ.. కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ బాధితుల్లో విశ్వాసం నింపాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, డీసీపీ క్రైం రత్నం, ఇన్ ఛార్జి డీఆర్వో శ్రీరామమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీవీఆర్ మూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు

# మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో మెగా క్యాంపస్ డ్రైవ్




**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ అధ్వర్యంలో ఈనెల 2 న మెగా క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ మేనేజర్ వరద రవి కుమార్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తన కార్యాలయంలో క్యాంపస్ డ్రైవ్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఆరోవాన ఇంజనీరింగ్, సర్వే సర్వీసు ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ద్వారా నిర్వహించే క్యాంపస్ డ్రైవ్ అర్హులైన నిరుద్యోగ విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ డ్రైవ్ ద్వారా దాదాపు 100 మందికి (ఫ్రెషర్స్/అనుభవజ్ఞులు) ఉపాధి అవకాశాలు లభిస్తాయని అయన పేర్కొన్నారు. అనంతరం సొల్యూషన్స్ హెచ్‌ఆర్ మేనేజర్ బి.రమ్య మాట్లాడుతూ "2023 - 2024 విద్యా సంవత్సరం నుంచి డిప్లొమా/బి.టెక్ (మెకానికల్ /సివిల్) విద్యార్థులు 60% మరియు ఆటోకాడ్‌లో మంచి నైపుణ్యం ఉన్నవారు డ్రైవ్‌కు అర్హులన్నారు. ArcGIS, ArcMap, ArcCatalog మరియు మ్యాపింగ్‌లలో అనుభవం ఉన్న విద్యార్థులకు అదనపు ప్రయోజనం ఉంటుందని ఆమె తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆగస్ట్ 2 ద్వారకానగర్‌లోని వారి క్యాంపస్‌కి నేరుగా లేదా రెజ్యూమ్‌లను hr@millenniumsoftsol.comకు పంపవచ్చని ఆమె తెలిపారు. ఈ డ్రైవ్‌కు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, గరిష్టంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే 2 వారాల్లో మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ మెగా ఐటి కంపెనీలతో క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించబోతున్నట్లు

## ప్రజా పంపిణీ వ్యవస్థను

# మరింత బలోపేతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా అందే సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ క్రమంలో ఆయా శాఖల పరిధిలో ఉండే సమస్యలను అధికారులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. డీఎస్వో సూర్యప్రకాశరావు, డీఎం సివిల్ సప్లైస్ రాజేశ్వరి, ఐసీడీఎస్ పీడీ జయదేవి, డీఈవో చంద్రకళ, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, హెచ్.ఎం.లు, వివిధ ఏజెన్సీల నిర్వాహకులు, సీడీపీవోలు, అంగన్వాడీ నిర్వాహకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిందితులను అరెస్టులు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ప్రతిభ కనబరిచిన 15 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కాగా ఆర్మ్ రిజర్వ్ ఏఆర్ఎస్సై టి.సత్యనారాయణ రాజు పదవి విరమణ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఇనస్పెక్టర్ లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, గణేష్, సతీష్, మన్మధరావు, నరసింహమూర్తి, సంజీవరావు, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లా సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వాసితులకు తగిన నష్టం పరిహారం చెల్లించడానికి కృషి చెయ్యాలని, పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాకారాన్ని ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలని, లేదా సెయిల్ లో విలీనం చెయ్యడానికి కేంద్రం ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరారు. రాష్టంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లగా సీఎం సానుకూలంగా స్పందించారని జేవీ సత్యనారాయణమూర్తి తెలిపారు. రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన భూమి కేంద్రానికి అప్పుజెప్పడం జరిగిందని జోన్ కార్యకలాపాలు త్వరగా ప్రారంభించాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపాంన్నారు.

# కాలుష్యంపై పోర్టు కదలిక

(మొదటి పేజీ తరువాయి)

టౌన్ ప్రాంతంలో ఉన్న నిరుద్యోక యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. దీంతో పాటుగా యువతకు నైపుణ్య శిక్షణ కల్పించాలని కోరారు. వన్ టౌన్ ప్రాంత ప్రజలకు కమ్యూనిటి హాల్ ను నిర్మించి ఇస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందని, మెడికల్ క్యాంపు లు నిర్వహించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే వంశీ కృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో పోర్టు అధికారులు వేణుగోపాల్, శ్రీరామ చంద్ర మూర్తి, పలువురు పీపీపీ ఆపరేటర్లు, జీవీఎంసీ అధికారులు జోనల్ కమిషనర్‌లు పాల్గొనన్నారు.

# తొట్టి వ్యవసాయంలో అద్భుతం



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నగరానికి చెందిన దాసరి పద్మ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్యాషియర్ ఉద్యోగం ఖాళీ సమయాల్లో తొట్టిలో వ్యవసాయం చేయటం ఆమెకు హ్యాబీ, ఆమె అలవాటు ప్రకారంగా ఒక పొట్ల పాదు తొట్టిలో పెంచింది సుమారుగా 8.30 అడుగులు పొడవు పెరిగింది ఇప్పటివరకు అంత పొడవుగా పెరిగిన పొట్లకాయ తొట్టి లో చేసే వ్యవసాయంలో రాలేదని ఆమె తెలిపారు. ఈమె శివాజీ పాలెం చందు రెసిడెన్సి అపార్ట్మెంట్లో నివాసం ఉంటూ ఆ ఖాళీ స్థలంలో ఈ తొట్టి వ్యవసాయం చేస్తూ ఉంటారు.

# రైతుల కళ్ళల్లో ఆనందమే మా ప్రభుత్వ ధ్యేయం

## వెంగళరాయసాగర్ నీటిని దిగువకు విడుదల చేసిన మంత్రి సంధ్యారాణి



**మక్కువ, జూలై 31, మేజర్‌న్యూస్:** మండలంలోని శంబర గ్రామ సమీపంలోని వెంగళరాయసాగర్ జలాశయం నుండి ఖరీఫ్ సీజన్ననుసరించి మూడు మండలాల రైతులకు సంబందించిన పంట పొలాలకు నీరంధించి రైతుల కళ్ళల్లో ఆనందాలు చూడడమే మా తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి వర్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొబ్బిలి శాసనసభ్యులు ఆర్ వి యస్ కే కే రంగారావు (బేబీనాయనా), పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్రలుతో కలసి జలగం వెంగలరాయ సాగర్ జలాశయం వద్ద బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం కల్పించాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో నీటి వనరులు పుష్కళంగా వున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని లాభదాయకమైన పంటలు వేసుకుని అభివృద్ధి చెందాల్లన్నదే మా అకాంక్ష అని ఆమె పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ననుసరించి పంటలకు నీరుని వివిధ జలాశయాల నుండి విడుదల చేయడం జరిగింధన్నారు. నీటి వనరుల వినియోగంతో బంగారు భూములుగా చేయాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించి ఆదాయం వృద్ధిచెంది కుటుంబాల జీవన స్థితిగతులు మారతాయన్నారు. రైతులు తమ భూముల్లో ఏ పంట వేయాలి, ఎటువంటి విత్తనాలు వినియోగించుకోవాలి, ఏ విధమైన ఎరువులు వాడాలన్న నిర్దిష్టమైన ప్రణాళిక ఉండాలన్నారు. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందజేస్తుందన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి తేవడం జరిగిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరేరు. జైకా నిధులతో ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. హెడ్ వర్క్లో మట్టికట్ట, రక్షణ గోడ, జనరేటర్ రూమ్, గేట్ల మరమ్మతులు, ప్రధాన కాలువ తూములు, మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు. కాలువల్లో 38.545 కి.మీ. లైనింగ్ పనులకు దాదాపు 9 కి.మీ. లైనింగ్ పనులు చేపట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. దీని వలన అనవసర లీకులు లేకుండా వృధా నీటిని అరికట్టి చివర భూములకు కూడా నీరు సమృద్ధిగా అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వెంగళరాయసాగర్ ప్రా జెక్ట్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.683 టి.యం.సిలు కాగా 24,700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేయడం జరుగుతోంధన్నారు. జలాశయం క్రింద మక్కువ మండలంలో 14,798 ఎకరాలు, బొబ్బిలి మండలంలో 6,178 ఎకరాలు, సీతానగరం మండలంలో 3,724 ఎకరాలు సాగు అవుతుందని, కుడి ప్రధాన కాలువ ద్వారా 306 క్యూసెక్కు నీటితో 16,150 ఎకరాలకు, ఎడమ ప్రధాన కాలువ ద్వారా 193 క్యూసెక్కు నీటితో 8,550 ఎకరాలకు నీరు సరఫరా అవుతుంధన్నారు. ప్రస్తుతం జలాశయంలో 1.25 టి.యం.సిల నీరు ఉన్నదని, ఆయకట్టుదారులు ఆ నీరుని పొదుపుగా వాడుకోవడం వలన ఖరిఫ్కు నీరు సమృద్ధిగా సరిపోతుంధన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు వై వి రాజరాజేశ్వరి, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు మండలాల జలవనరుల శాఖాధికారులు, డిఈలు, ఏఈలు, జేఈలు, సిబ్బంది, మక్కువ మండలం అధికారులు, సిబ్బంది, మక్కువ మండల తెలుగుదేశం అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల్ నాయుడు, శంబర గ్రామం యంపిటిసి తీళ్ల పోలినాయుడు, అక్యేన తిరుపతి, డాక్టర్ పి మల్లేశ్వరరావు, చింతల తవిటినాయుడు, బి గౌరీశంకర్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సుందర శ్రీకాకుళం నిర్మాణమే ధ్యేయం

## -ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
## -శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్
## -నగరంలోని పలు రోడ్లకు ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన



**శ్రీకాకుళం, జూలై 31, మేజర్‌న్యూస్:** సుందర శ్రీకాకుళం నిర్మాణంలో భాగంగానే నగరంలోని పలు డివిజన్లలో నూతన రోడ్లను నిర్మాణం చేపడుతున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని డగ్లస్ స్కూల్ దగ్గర, 30, 33, 44 డివిజన్లలో రోడ్డు నిర్మాణాలకు మంగళవారం ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నగరవాసులు కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని తెలిపారు. నగరంలోని అనేక రోడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏనాడూ అభివృద్ధిపై దృష్టి సారించలేదన్నారు. బటన్ నొక్కడం నాయకులు జేబులు నింపుకోవడం ఇదొక్కటే వారు చేసిన పాలన అని విమర్శించారు. ప్రజల కనీస అవసరాలను తీర్చలేని విధంగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగించిందన్నారు. అయితే వైసీపీ పాలనకు భిన్నంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతోందని, గొప్ప విజన్ కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే దానికి సమాంతరంగా అభివృద్ధిపై దృష్టి సారించారన్నారు. నగరంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం మెరుగు తదితర అంశాలపై దృష్టి సారించానని శంకర్ తెలిపారు. ఇప్పటికీ సంబంధిత శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహించామని తెలిపారు. నగరంలోని అన్ని డివిజన్లలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నామని తొలి విడతగా రోడ్లు నిర్మాణం చేస్తున్నట్టు వివరించారు. అలాగే విలీన పంచాయతీల్లో కూడా తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందన్నారు. నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందజేయాలని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే నెం 1 కార్పొరేషన్‌గా తయారు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు నగర ఇంచార్జ్ కమిషనర్ చల్లా ఓబులేషు, టీడీపీ నాయకులు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జంపా కృష్ణ కిషోర్ సేవలు మరువలేనివి



విజయనగరం కలెక్టరేట్, జూలై 31, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక వ్యవస్థాక సభ్యులు జంపా కృష్ణ కిషోర్ సేవలు మరువలేనివని, ఆయన తన జీవితాన్ని జనవిజ్ఞాన వేదికకు అంకితం చేశారని జనవిజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజి అన్నారు. కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో బుధవారం జంపా కృష్ణ కిషోర్ ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా జెవివి ప్రతినిధులు జంపా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణాజి మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగిగా ప్రస్థానాన్ని ప్రారంభించిన కృష్ణ కిషోర్ జెవివి వ్యవస్థాపకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి సాన్నిహిత్యంతో ఆయన తన ఉద్యోగానికి రాజీనామా చేసి మరణించేంతవరకు జన విజ్ఞాన వేదిక అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక కోసం జంపా తన జీవితాన్నే త్యాగం చేశారని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ఉన్నంతకాలం జంపా బతికి ఉంటారని అభిప్రాయపడ్డారు. అనంతరం మరణంలోను జీవిస్తున్న మన జంప పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాని వారికి జాతీయ నాయకులు గంద్రేటి లక్ష్మణరావు, గంద్రేటి శ్రీను, డాక్టర్ పైల రమేష్, నగర అధ్యక్షుడు షిగం శివాజీ,ప్రధాన కార్యదర్శి పి.షణ్ముఖరావు,గెద్ద చిరంజీవి,కర్రి సత్యనారాయణ, సూర్యనారాయణ,శీరాపు శ్రీను, పోలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో అప్రెంటిస్ షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం



విజయనగరం కలెక్టరేట్, జూలై 31, మేజర్‌న్యూస్: ఏ. పి. ఎస్. ఆర్.టి.సి లో అప్రెంటిస్ షిప్ చేసుకునేందుకు ఐ.టి.ఐ పాస్ అయిన అర్హులైన అభ్యర్ధుల నుండి దరఖాస్తు లను ఆన్ లైన్ లో ఆహ్వానిస్తున్నట్లు విజయనగరం జిల్లా ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి అప్పల నారాయణ బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ లో పత్రిక ప్రకటనలో తెలిపారు. అప్రెంటిస్ షిప్ దరఖాస్తు కోసము ఆగష్టు నెల 1వ తేది నుండి 16 వ తారీఖు వరకు అభ్యర్ధులు వారి పేర్లను ఆన్ లైన్ వెబ్ సైట్ www.apprenticeshipindia.gov.in విజయనగరం జిల్లాకు సంబంధించి డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రిషియన్, వెల్డర్, షీట్ మెటల్ వర్కర్, ఫిట్టర్, పెయింటర్, మేషినిస్ట్ మరియు డ్రాఫ్ట్ మాన్ (సివిల్) తదితర ట్రేడ్ లకు సంబంధించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాకు సంబంధించిన అభ్యర్ధులకు అప్రెంటిషిప్ కు ఎంపికైన అభ్యర్ధుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఆగష్టు నెల 23వ తేది ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవుతుంది. ఈ సర్టిఫికేట్ వెరిఫికేషన్ యొక్క ప్రక్రియ ఆర్టిసి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల, వీటి అగ్రహారం, విజయనగరం లో ఎంపికైన అభ్యర్ధులు హాజరు కావాలని తెలిపినారు.

# జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్లు పెంచాలి

### మహాజన సభలో పర్సన్ ఇన్‌ఛార్జ్, జెసి కె.కార్తీక్



విజయనగరం బ్యూరో, జూలై 31, మేజర్‌న్యూస్: జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్లు, పెట్టుబడులను పెంచేందుకు కృషి చేయాలని ఆ బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జ్, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ కోరారు. బ్యాంకు మహాజన సభ బుధవారం బ్యాంకు సమావేశమందిరంలో జరిగింది. గత ఆర్ధిక సంవత్సరంలో బ్యాంకు సాధించిన ప్రగతి, ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యకలాపాలు, తీసుకోవాల్సిన చర్యలను ఇన్‌ఛార్జి సిఇఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు వివరించారు. బ్యాంకు 107వ వార్షిక నివేదికను సభ్యులముందుంచారు. సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ, డిసిసిబి వ్యాపారం మునుపటి ఆర్ధిక సంవత్సరంతో పోల్చుకుంటే, గత ఆర్ధిక సంవత్సరంలో 14.3 శాతం వృద్ధి సాధించడం శు భపరిణామమని పేర్కొన్నారు. 2022-23 ఆర్ధిక సంవత్సరంలో రూ.183865.32 లక్షలు కాగా, 2023-24 ఆర్ధిక సంవత్సరంలో రూ.210153.21 లక్షలు వ్యాపారం జరిగిందని తెలిపారు. అదే సమయంలో బ్యాంకు స్వంత నిధులు 14.14 శాతం వృద్ధితో, రూ.16412.38లక్షలు నుంచి రూ.18732.46లక్షలకు పెరిగాయని చెప్పారు. బ్యాంకు డిపాజిట్లు రూ.27654.41లక్షలు నుంచి 9.27శాతం వృద్ధితో 30218.44లక్షలకు పెరిగాయని తెలిపారు. బ్యాంకు పెట్టుబడులు 16.36 శాతం, ఆప్కాబ్ వద్దనుంచి రుణాలు కూడా సుమారు 17.5 శాతం పెరిగాయని తెలిపారు. బ్యాంకు 2022-2023 ఆర్ధిక సంవత్సరంలో 729.37 లక్షల నికల లాభాన్ని ఆర్జించగా, 2023-24 సంవత్సరంలో 746.26లక్షల నికర లాభాన్ని ఆర్జించిందని వివరించారు. ఎన్‌పిఏను తగ్గించాల్సిన అవసరం ఉందని, అలాగే డిపాజిట్లను మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరారు. పిఏసిఎస్‌లను కంప్యూటరీకరించాలని, జవాబుదారీతనాన్ని పెంచాలని జెసి సూచించారు. నాబార్డు డిడిఎం నాగార్జున మాట్లాడుతూ, డిసిసిబి బ్యాంకు పరపతిని పెంచాలని కోరారు. ముఖ్యంగా డిపాజిట్లను ఇంకా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు సుమారు రూ.1528 కోట్లు నాబార్డు ద్వారా రీఫైనాన్స్ చేయడం జరుగుతోందన్నారు. పిఏసిఎస్‌లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, ఆదాయం పెంచుకొని బలోపేతం కావాలని సూచించారు. జిల్లా సహకార అధికారి రమేష్ మాట్లాడుతూ, జిల్లాలో 65 ప్రాథమిక సహకార సంఘాలు ఉండగా, వీటిలో కేవలం 10 మాత్రమే లాభాల్లో ఉన్నాయని అన్నారు. మిగిలిన వాటిని కూడా లాభాలబాట పట్టించడానికి తగిన కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. బైద్యనాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు నష్టాలను తగ్గించేందుకు పలు చర్యలు తీసుకోవాలని కోరారు. మహాజన సభలో పార్వతీపురం మన్యం జిల్లా సహకార అధికారి శ్రీరామ్మూర్తి, డిసిఏఓ శ్రీరామ్మూర్తి, పిఏసిఎస్‌ల పర్సన్ ఇన్‌ఛార్జులు, డిసిసిబి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 648 పశువులకు ఉచిత వ్యాధినివారణ టీకాలు

### పశువైద్యాధికారి కిరణ్‌కుమార్



కోటబొమ్మాళి, జూలై 31, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో పశువులకు సోకే ముద్దశర్మ (లంపీ స్కిన్) వ్యాధి పశువులకు సోకకుండా వ్యాధినివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలో విశ్వనాధ పురం, బలరాంపురం, పొడుగుపాడు, రామచంద్రాపురం, పులిబంద, రామేశ్వరం, చిన్నసాన గ్రామాలలో పశువులకు ఉచితంగా వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ టీకాలు 4 మసాలు వయసు పైబడిన దూడలు నుండి అన్ని వయస్సుల వాటికి వేసుకోవచ్చునని, అలాగే చూడితోనున్న పశువులకు కూడా వేసుకోవచ్చునన్నారు. ఈ వ్యాధి పై ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధి నివారణ టీకాలు వేయించు కోవాలని, ఇవి వేయటం వలన పశువులలో వచ్చే ముద్ద చర్మ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చునన్నారు. ఈ టీకాలతో పాటు నట్టల నివారణ మందులు కూడా క్రమ పద్దతిలో వేయటం వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఈ వ్యాధి బారిన పడకుండా కాపాడావచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి ప్రజ్ఞచైతన్య, పశుసహాయక సిబ్బంది సీహెచ్. బాలమ్మ, కె. మహేష్, కె. ధర్మారావు, గ్రామ పెద్దలు, పాడి రైతులు పాల్గున్నారు.

## చెరువులను, కాలువలు పరిరక్షిస్తే

### -ఢిల్లీ లాంటి సంఘటనలు జరగవు- కోచింగ్ సెంటర్లపై దాడి సహేతుకం :ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి

నరసన్నపేట, జూలై 31, మేజర్‌న్యూస్: ఢిల్లీ కోచింగ్ సెంటర్ లో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చూడాలి. ఢిల్లీలో మొన్న కోచింగ్ సెంటర్ సెల్లార్ లోకి వరదనీరు వచ్చేసి ముగ్గురు సివిల్స్ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు చనిపోతే అధికారులు దేశంలోని కోచింగ్ సెంటర్లలో దాడులు నిర్వహించటం చూస్తుంటే దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయమన్నట్టు ఉంది.ఇక్కడ విషయం ఏంటంటే వరద నీరు పోవాల్సిన కాలువలను చెరువులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా సంఘటన జరగడానికి కారణాలను వదిలేసి జరిగిన సంఘటననే చూసి చర్యలకు ఉపక్రమించటం అధికారుల తెలివి తక్కువ తనానికి పరాకాష్టగా నిలుస్తుంది ఇప్పటికైనా దేశంలో ఉన్న అన్ని నగరాల్లో కబ్జా చేసిన చెరువులు కాలువలను ఖాళీ చేయించి వరద నీరు నిలిచిపోకుండా చూడాలని మరియు గ్రామాల్లో నీటి వనరులు ధ్వంసం కాకుండా చూసి నగరాలకు వలసలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని చూస్తే దేశంలోని ప్రతి చెరువును కాలవను గెడ్డను నదిని కాపాడుకోవడం ద్వారా మొన్న ఢిల్లీలో జరిగిన ఇలాంటి ప్రమాదాలను నియంత్రంచ వచ్చునని భారతీయ చెరువుల పరిరక్షణ సమితి అభిప్రాయపడుతుంది.

# మానభంగంకు పాల్పడిన హెూంగార్డును శాశ్వతంగా విధుల నుండి తొలగిస్తాం

### -విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ -నిందితుడి శిక్షపడే విధంగా అన్ని రకాల చర్యలు చేపడతామన్న ఎస్పీ వకుల్ జిందల్, -విధి నిర్వహణలో పోలీసులు క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్న జిల్లా ఎస్పీ



విజయనగరం క్రైమ్, జూలై 31, మేజర్‌న్యూస్: గుర్ల మండలంకు చెందిన యువతీ, యువకుడు జూలై 30న కొండకరకాం లే-అవుట్లో మాట్లాడుకొనుచుండగా, ఆ ప్రదేశానికి కాకి ఫ్యాంటు ధరించిన ఒక వ్యక్తి మోటారు సైకిలుపై వచ్చి, తమను ఆప్రాంతంలో ఎందుకు ఉన్నారని ప్రశ్నించి, తాను ఎస్ఐని అని చెప్పి, వారి ఫోన్లు లాక్కొన్నట్లు, యువకుడిని అక్కడ నుండి పంపి వేసి, యువతిని మాత్రం తన మోటారు సైకిలుపై ఎక్కించుకొని, నెల్లిమర్ల మండలం రామతీర్ధం రోడ్డు వైపు వెళ్ళి, అక్కడ నుండి కొండపేట రోడ్డులోకి తీసుకొని వెళ్ళి, తనతో శారీరకంగా కలవమని బెదిరించి, బలవంతంగా ఆమెపై అత్యాచారంకు పాల్పడినట్లుగా నెల్లిమర్ల పోలీసు స్టేషనులో యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లిమర్ల పోలీసు స్టేషను ఎస్ఐ క్రైం నంబరు 174/2024 సెక్షన్స్ 64, 140(4), 126(2), 319(2), 115(2), 351(2) బి.ఎన్.ఎస్. ప్రకారం కేసు నమోదు చేయగా, దిశమహిళా పోలీసు స్టేషను ఇన్స్పెక్టరు దర్యాప్తు చేపట్టారని జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా పోలీసు అధికారులు, క్లూస్ టీం సంఘటనా స్థలంను సందర్శించి, శాస్త్రీయ పద్ధతిలో పరిశీలించి, కొన్ని సాంకేతిక ఆధారాలను సేకరించారన్నారు. ఈ కేసులో నిందితుడైన హెూంగార్డు మొయిద సురేష్ (33 సం.లు)ను అదుపులోకి తీసుకున్నామని, అరెస్టు చేసి, రిమాండుకు తరలిస్తామన్నారు. ఈ కేసును ప్రాధాన్యత కేసుగా పరిగణించి, త్వరగా దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిపై అభియోగ పత్రం దాఖలు చేసి, ప్రాసిక్యూషను త్వరితగతిన జరిపించి, నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా, నిందితుడు మొయిద సురేష్ ను శాశ్వతంగా విధుల నుండి తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు స్పష్టం చేసారు. పోలీసుశాఖలో ఉద్యోగులందరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని, ఈ తరహా అనైతిక చర్యలకు ఎవరు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసు ఉద్యోగులను జిల్లా ఎస్పీ తీవ్రంగా హెచ్చరించారు. పోలీసు ఉద్యోగులందరూ సత్ప్రవర్తనతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాని, పోలీసుశాఖ ప్రతిష్ఠ పెరిగే విధంగా మెలగాలని పోలీసు ఉద్యోగులను జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, కోరారు.

## సుగుణమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన ఉప సర్పంచ్ సాసుపల్లి



నరసన్నపేట, జూలై 31, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి సతీమణి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బగ్గు సుగుణమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసు పల్లి కృష్ణ బాబు దంపతులు. మబగాం క్యాంప్ కార్యాలయంలో సుగుణ మ్మను కలిసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నగరంలో ఆకలి కేకలు

### -నిస్సహాయులకు అన్నవితరణ సేవ
### - నిరంతర సేవలో సిక్కోలు యువత
### - ఆహారాన్ని వృధా చెయ్యకండి



శ్రీకాకుళం, జూలై 31, మేజర్‌న్యూస్: నగరంలో ఆకలి కేకలు ఉండకూడదని, నిస్సహాయులకు అన్నవితరణ సేవను, శ్రీకాకుళంలో కొన్ని స్వచ్ఛంద సంస్థ సభ్యులు కలసి నిరంతరం కొనసాగిస్తున్నారని, ఆహారాన్ని వృధా చెయ్యద్దని ఉర్లం.శివతేజ బుధవారం అన్నారు. నగరంలో ఉదయం పూట నిరుపేదలకు ఏదో ఒక రూపంలో ఆహారం అందుతుంది. నిరంతర అన్నసేవలో సత్య సాయి ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్, నయా ఎమ్మెల్యే గొండ.శంకర్, అన్న కాంటీన్, కొన్ని స్వచ్ఛంధ సంస్థలు ఇలా చెప్పుకుంటూ పోతే కొంతమంది సహకారంతో పేదల పొట్ట నిండుతుంది. రాత్రి సమయంలో మాత్రం నిరుపేదల కష్టాలు అన్ని, ఇన్ని కాదు. కనీసం వారికి ఆహారం అందించే వారు కానరారు. ఇది గమనించిన కొంత మంది యువత, ఉద్యోగరీత్యా ఉదయం తమ తమ పనులను చూసుకుంటూ, అలసిన శరీరంతో రాత్రి సమయంలో తమ సొంత ఖర్చులతో ఇంచుమించుగా ప్రతి దినం ఆహారాన్ని ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ పేదల కడుపు నింపుతున్నారు. పాత బస్ స్టాండ్, పాత బ్రిడ్జి, కొత్త బ్రిడ్జి, ఏడు రోడ్ల కూడలి, డే అండ్ నైట్, కొత్త రోడ్, ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో సుమారు ఏభై మందికి పైగా పేదలకు అందిస్తున్నారు. వీరికి దాతలు గాని, జిల్లా ప్రముఖులు గాని సహకరితే రాత్రి సమయాల్లో ఆకలి కేకలు వినపడవని యువత చెప్తున్నారు. కొన్ని కొన్ని వేడుకలకు లక్షల్లో ఖర్చుపెడుతున్నారని, ఒక వెయ్యి రూపాయలతో పేదలకు అల్పాహారంతో కడుపు నింపచ్చని, దయ చేసి ఆహారాన్ని వృధా చెయ్యకండని, వీలైతే పది మందికి సహాయపడాలన్నారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి ఉర్లం.శివతేజ, జాడ.సాయి, అల్లాడ.నవీన్, సుప్రజ రౌత్, జనసేన కార్యకర్త డా.పైడి ప్రదీప్, పొడుగు.చరణ్, నంది.ఉమా శంకర్, గిరజాల మహా లక్ష్మిలు కలసి నగరంలో నిస్సహాయులకు ఆహారాన్ని అందించారు. మిగిలిన ఆహార సమాచారానికి 8790944902 చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

# సేవా తత్పరత ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

### జుహీద్ నందన్ ట్రస్ట్ చైర్మన్ గోపాలకృష్ణ



శ్రీకాకుళం, జూలై 31, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా తత్పర్తను అలవర్చుకోవాలని జుహిత్ నందన్ ట్రస్ట్ చైర్మన్ గోపాలకృష్ణ బుధవారం అన్నారు. శ్రీకాకుళంలోని ఏడురోడ్ల కూడలిలో గల ఎన్టీఆర్ ఎం హెచ్ స్కూల్లో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహ పురస్కారాలు అందించారు.. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే పాటలను శ్రద్ధగా విని, ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.. ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని, జుహిత్ నందన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఎంహెచ్ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన 16 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించామన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలన్నారు. తమ ట్రస్ట్ ద్వారా రెండో ఏడాది విద్యార్థులకు ఇదే పాఠశాలలో ప్రోత్సహకాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. జుహిత్ నందన్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవ దత్తానంద్, సిఆర్పిఎఫ్ కన్వీనర్ కొత్తకోట శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మొదలవలస వాసుదేవ్ కుమార్, సభ్యులు సింగూరు ప్రవీణ్, బగాది ప్రవీణ్, మోహిని ట్రస్ట్ సభ్యులు శేఖర్, పి వి జె ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మనుభాకర్‌కి సైకిత శుభాకాంక్షలు



ఆమదాలవలస రూరల్, జూలై 31, మేజర్‌న్యూస్: భారతదేశం తరపున కాంస్యం సాధించిన షూటర్ మనుబాకర్ కి సైకిత శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస ప్రాంతానికి చెందిన సైకత శిల్పి గేదెల హరికృష్ణ బుధవారం వేసిన సైకత శిల్పం ఎంతో ఆకట్టుకుంటుంది. 2024 ఒలింపిక్స్ క్రీడల్లో కాంస్య పథకం సాధించడంతో శుభాకాంక్షలు తెలుపుతూ సైకత శిల్పం రూపొందించారు. దీంతో పలువురు సైకత శిల్పిని అభినందించారు. హరికృష్ణ వేసిన సైకత శిల్పం.

# ఘనంగా పంచాయతీ కార్యదర్శి పదవి విరమణ

లక్కవరపుకోట, జూలై 31, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్మదేవిపేట పంచాయతీ కార్యదర్శి శుకురు సన్యాసిదేముడు పదవీ విరమణ కార్యక్రమము ఎల్ కోట శ్రావణి కల్యాణ మండపము లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమము లో ముఖ్య అతిదులుగా ఎల్ కోట మండల ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఎంపీడీఓ రూపేష్ ఈ ఓపీ ఆర్ డి జ్ఞానేస్వరరావు తదితరులు పాల్గొని సన్యాసి దేముడు దంపతులను ఘనంగా సత్కరించారు ఈ సందర్బంగా ఆయన సేవలను కొనియాడారు 1987 లో కొత్తవలస మండలము తుమ్మికా పల్లి గ్రామములో విలేజి అసిస్టెంట్ గా ఉద్యోగ జీవితము ప్రారంభించి కొమరాడ వేపాడ కలెక్టర్ ఆఫీస్ ఎస్ కోట ఎం ఆర్ ఓ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఆపై గంట్యాడ ఎస్ కోట విజయనగరం బొండపల్లి ఎల్ కోట మండలంలో లోపంచాయతీ కార్యాదర్శి గా విధులు నిర్వహించి ఎటువంటి రెమార్క్స్ లేకుండా పదవీ విరమణ చేయడము ఈయన ఉద్యోగ దక్షతకు నిదర్శనం అని ఎంపీపీ గేదెల ఎంపీడీఓ రూపేష్ లు అన్నారు పదవీ విరమణ ఉద్యోగులకు తప్పదు అని అయితే మంచి పేరుతో పదవీ విరమణ చేయడము గొప్పవిషయము గా పేర్కొన్నారు శేష జీవితము ప్రశాంతంగా గడపాలని వక్తలు కోరుకున్నారు తన వలన ఇప్పటి వరకు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగిన పెద్ద మనసుతో మన్నించాలని తన సర్వీస్ లో తనకు అన్ని విధాలా సహకరించిన అధికారులకు నాయకులకు తోటి ఉద్యోగులకు సన్యాసి దేముడు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమము లో పంచాయతీ విస్తరణ అధికారి ఎల్ కోట మండలము జ్ఞానేస్వర రావు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్సులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పాఠశాలల పర్యవేక్షణకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ

నరసన్నపేట, జూలై 31, మేజర్‌న్యూస్: ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఇకపై పేరెంట్స్ కమిటీ స్థానంలో..స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ.ఆంధ్రప్రదేశ్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం పాలనలో మార్పులు చేస్తోంది.గత ప్రభుత్వంలో అమలైన కొన్ని విధానాలను మార్చుతూ నిర్ణయం తీసుకుంటున్నారు. ఇప్పటికే పలు రంగాల్లో సమూల మార్పులు తీసుకొచ్చిన ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది.పాఠశాలల్లో ఉండే పేరెంట్స్ కమిటీ స్థానంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీని ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు.ల స్కూళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఇప్పటి వరకు పేరెంట్స్ కమిటీలు అమల్లో ఉన్నాయి. అయితే తాజాగా వీటిలో స్థానంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగానే గురువారం మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాలల్లోమధ్యాహ్నభోజనం మౌలిక సదుపాయాలను పర్యవేక్షిం చడం ఈ మేనేజ్‌మెంట్ కమిటీ విధులు.ఇక ఆగస్టు 8వ తేదీన ఇందుకు సంబం ధించి ఎన్నికలను నిర్వహించనున్నారు. అదే రోజు కమిటీ ప్రమాణ కార్యక్రమం ఉంటుంది. అదే రోజు తొలి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్కూల్ పేరెంట్స్ కమిటీల పదవి కాలం బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## మాదకద్రవ్యాలు పట్టుబడితే కఠిన చర్యలు

### కళాశాల విద్యార్థుల అవగాహన సదస్సులో సన్యాసినాయుడు వెల్లడి



పూసపాటిరేగ, జూలై 31, మేజర్‌న్యూస్: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సన్మార్గంలో ఉంటూ ఉన్నత విలువలతో కూడిన విద్యను అధిరోహించాలని ఎస్సై సన్యాస నాయుడు అన్నారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సన్యాసినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు మాదిగ ద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజ హితానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా మత్తు పదార్థాలను సేవించిన, రవాణా చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూనే సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న ఆశలను ఆడియాసలు చేయకుండా ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా పట్టుదలతో చదవాలన్నారు. రహదారుల భద్రతపై కూడా అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై నిర్వహించారు. మైనర్ బాలురు ఎవరైనా డ్రైవింగ్ చేస్తే శిక్షార్హులైన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు కూడా నిబంధనలు అనుసరించి డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్లలో మాట్లాడిన, శిరస్త్రాలు వినియోగించకపోయినా అటువంటి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని, ఎవరైనా ర్యాగింగ్ పాల్పడితే అటువంటి వారిపై కఠినంగా శిక్షలు ఉండడమే కాకుండా వారి భవిష్యత్తుకే ప్రమాదం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపక బృందం కూడా పాల్గొన్నారు.

# దళిత విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలి

### -మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలి
### -దళిత సంఘం నాయకులు మారెళ్ళ అప్పలనాయుడు



నరసన్నపేట, జూలై 31, మేజర్‌న్యూస్: నందిగాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని దళిత సంఘ నాయకులు మారెళ్ల అప్పలనాయుడు అన్నారు. నందిగాం అంబేద్కర్ గురుకులంలో ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకుని బుధవారం ఆత్మహత్య కు పాల్పడింది. కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ చదువుతున్న అక్షిత(16) అనే విద్యార్థిని వసతిగృహం కిటికీకి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమెది కొత్తూరు మండలం పారాపురం కొత్తూరు సమీపంలో మహాసింగి గ్రామం కాగా వసతిగృహం మరుగుదొడ్లు సమీపంలో సూసైడ్ చేసుకున్న సంఘటనపై దళిత సంఘ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతరాలి కుటుంబానికి న్యాయం చేయాలని, తన బిడ్డపై గంపడు ఆశలతో ఉన్నత చదువులు చదివించాలనే తల్లిదండ్రుల ఆవేదన వేదనగానే మిగిలిపోవడం బాధ కలిగించిందని, నిరుపేద కుటుంబానికి చెందినవీరిని ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యార్థిని మృతికి కారణాలను తెలుసుకుని బాధిత కుటుంబానికి బాసటగా నిలవాలని, అప్పలనాయుడు డిమాండ్ చేశారు.

### సామాజిక పింఛన్ల పంపిణీలో

# పార్టీ నేతలంతా పాల్గొనాలి

### శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్





శ్రీకాకుళం, జూలై 31, మేజర్‌న్యూస్: ఆగస్టు నెలకు సంబంధించిన సామాజిక పింఛన్లు పంపిణీ ఆగస్టు 1 గురువారం ఉదయం ఆరు గంటలకే ప్రారంభమవుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే గొండు శంకర్ కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత నెలలో మాదిరిగానే నియోజకవర్గంలో 1వ తేదీనే అత్యధిక పింఛన్లను పంపిణీ చేసి శతశాతం నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో డీఆర్‌డీఏ అధికారులు, సచివాలయ సిబ్బంది, నియోజకవర్గంలోని రూరల్, గార మండలాల నాయకులతో పాటు నగరంలోని అన్ని డివిజన్లకు చెందిన ఇన్‌చార్జులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. వృద్ధులకు, వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని చెప్పారు.

# పారిశుధ్య పనులు చేయాలి



మెలియాపుట్టి, జులై 31, మేజర్‌న్యూస్: అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని టెక్కలి డి ఎల్ పి ఓ ఐ వి రమణ అన్నారు. బుధవారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. వర్షాలు అధిక శాతంలో పడుతూ గ్రామాలలో దోమలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని. పారిశుధ్య పనులపై పంచాయతీ యంత్రాంగం దృష్టి సారించాలని డి ఎల్ పి ఓ ఐవి రమణ అన్నారు. గ్రామాలలో నీటి నిల్వలు, చెత్తాచెదారాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు ఈఅవగాహన కల్పించాలని వారి ఇళ్లల్లో వచ్చిన చెత్తను గ్రామాలకు దూరంగా ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలన్నారు.. వీధుల్లో పశువులను కట్టకుండా చూడాలన్నారు. ఆయనతోపాటు ఏవో. తిరుపతి పట్నాయక్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే





నరసన్నపేట, జూలై 31, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ఉదయం 6:00 గంటలకు పోలాకి మండలం మాబాగం గ్రామంలో6:30 గంటలకు పోలాకి మండలం రాళ్లపాడు గ్రామంలో 7:30 గంటలకు నరసన్నపేట మండలం, తామరపల్లి గ్రామంలో 8:30 గంటలకు జలుమూరు మండలం, జలుమూరు ఎ.స్సీ కోలని పరిధిలో9:00 గంటలకు సారవకోట మండలం, బూడితి లక్ష్మి పురం పంచాయితీ పరిధిలో పాల్గొంటారు. కావున నాయకులు, కార్యకర్తలు అభిమానులు మీరు మీ పంచాయితీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



**ఆరిలోవ, జూలై 31, మేజర్‌న్యూస్:** ఆరిలోవ అధ్యక్షులు సాహెబ్ షేక్ యాసిన్ సాహెబ్ బాబా ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు బుధవారం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ను కలసి అరిలోవ ముస్తఫా కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాలు మస్జిద్ కమిటీకి స్వాధీనం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ప్రాంతంలో సుమారు ఐదు మసీదుల్లో 1500 ల ఫ్యామిలీలు ఉన్నాయి. ముస్లింల కొరకు ఆ కమిటీ హాల్లో ముస్లిం మహిళల కొరకు టైలరింగ్ ఇతర స్వయం ఉపాధి పథకాలకు సంబంధించినటువంటి ట్రైనింగ్ సెంటర్ల ద్వారా నిర్వహిస్తామని , ఈ ప్రాంతంలో ముస్లిం సమస్యలన్నిటిని ఎమ్మెల్యే కి వివరించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు ఈ ముస్తఫా అధ్యక్షులు షేక్ యాసిన్ సాహెబ్ బాబా, తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు షేక్ కాలేషా, 11వ వార్డు టిడిపి అధ్యక్షులు ముగడ రాజారావు, 11వ వార్డు ఇంచార్జ్ రాగతి అచుత్ రావు, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం ఇతర ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# గ్రావెల్ తరలిస్తున్న లారీ పట్టివేత



**అనకాపల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మైన్స్ ఏడీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు సబ్బవరం మండలం గంగవరం నుంచి అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న లారీను బుధవారం వంతెన వద్ద పట్టుకొని అదుపులోకి తీసుకున్నామని మైన్స్ అర్ ఐ స్వాతి తెలిపారు. అనంతరం కూర్మన్నపాలెం బస్ డిపో వద్ద పెట్టీ సీజ్ చేశామని తదుపరి మైన్స్ ఏడీ సుబ్బారాయుడు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అనుమతులు లేకుండా గ్రావెల్, మెటల్ తరలించడం నేరమని క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెనుకాడమని ఈ సందర్భంగా అక్రమ వ్యాపారస్థులకు హెచ్చరికలు జారీ చేసారు.

## నేడు పాఠశాల మేనేజ్మెంట్

# కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

## ఎంఈఓ తలుపులు



**రావికమతం, జూలై 31, మేజర్‌న్యూస్:** మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు ఆగస్టు 1 గురువారం నాడు నోటిఫికేషన్ జారీ చేయనున్నామని మండల విద్యాశాఖ అధికారి తలుపులు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 51 ప్రాథమిక పాఠశాలలు, 9 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 11 హై స్కూల్స్ లలో మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు గురువారం ఉదయం 10 గంటలకు నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. ఇదే రోజు ఓటర్ల జాబితా కూడా అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు. ఈ జాబితాలో అభ్యంతరాలు, ఫిర్యాదులు ఆగస్టు 5న స్వీకరిస్తామని చెప్పారు. తుది జాబితా తయారైన తర్వాత ఆగస్టు 8న పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన వివరించారు.

## మాజి సీఎం జగన్‌ను కలిసిన

# మాజీ ఎమ్మెల్యే ఆదీప్ రాజ్



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 31, మేజర్‌న్యూస్:** తాడేపల్లి క్యాంప్ కార్యాలయం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పెందుర్తి మాజీ శాసనస భ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ తన తో గంటపాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారని మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ తెలిపారు.రానున్న రోజుల్లో పెందుర్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై వైయస్ జగన్ పలు సూచనలు చేశారని వీటిని ఆచరించడానికి తాను నియోజకవర్గంలో ఎల్లవేళలా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకి అందుబాటులో ఉంటానని అన్నారు.ఇప్పటి నుండే 2029 సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించే దిశగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెల్తానని అన్నారు.

# బయో టాయిలెట్ల వినియోగాన్ని పెంచాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** బయో టాయిలెట్లను వినియోగాన్ని అధికంగా పెంచాలని, వాటిని ఆవశ్యకతను తెలుపుతూ అందరిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కార్మికులు స్వయంగా తిగి క్లీన్ చేసే పద్ధతి కాకుండా ఆధునిక పద్ధతులను అనుసరించాలని, యంత్రాలను వినియోగించి పనులు చేపట్టాలని సూచించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం సఫాయి కర్మచారీ వ్యవస్థపై సమీక్షించే నిమిత్తం వివిధ విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్మికుల అవసరాలు, సమస్యలు, జీవనోపాధి తదితర అంశాలపై చర్చించారు. సంప్రదాయ టాయిలెట్ల స్థానంలో బయో టాయిలెట్ల వినియోగాన్ని పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు ఐడీ కార్డులు ఇవ్వాలని, బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హొటళ్లు, ప్రయివేటు ఆసుపత్రులు, కల్యాణ మండపాల్లో పని చేసే కార్మికులకు అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరావస చర్యలు, జీవనోపాధి ప్రమాణాలు పెంచేలా చర్యలు చేపట్టాలని, స్వయం ఉపాధి పొందేందుకు అన్ని విధాలుగా సహకరించాలని సూచించారు. సమాజంలో బహిరంగ మూత్ర, మల విసర్జన చేయటం సరికాదని వీటిపై ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ మ్యాన్ హోల్ విధానం కాకుండా, మిషన్ హోల్ విధానంపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపడతామని, క్లిష్టతరమైన పనుల్లో రోబోలను వినియోగిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, డీసీపీ క్రైం రత్నం, ఇన్ ఛార్జి డీఆర్వో శ్రీరామమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు, డీపీవో, ద్వామా పీడీ, ఇతర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్ట కొంచెం కూత ఘనం

## -పోటీ ఎక్కడైనా ' బంగారు పతకం ఖాయం
## -అంతర జిల్లా పోటీల్లో వరుసగా బంగారు పతకాలు కైవసం -అనకాపల్లిలో కరాటే కింగ్ సాయి సంతోష్

అనకాపల్లి, జూలై 31, మేజర్ న్యూస్: పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందంగా అనకాపల్లి పట్టణంలో 12 ఏళ్ల సాయి సంతోష్ కరాటే పోటీల్లో వరుసగా బంగారు పతకాలు సాధిస్తున్నాడు. అనకాపల్లి జిల్లాలోనే కరాటే కింగ్ వలె ఇటీవల జరిగిన వరుస అంతర జిల్లా పోటీల్లో విశాఖ, పెందుర్తి, అనకాపల్లి, అగనంపూడి ఇలా పోటీ ఎక్కడైనా బంగారు పతకాలు సాధించడమే లక్ష్యంగా దూసుకుపోతున్నాడు సాయి సంతోష్. అనకాపల్లి పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో తల్లిదండ్రులతో నివాసం ఉంటున్నాడు. ఇక్కడి రైల్వే స్టేషన్ సమీపంలోని లక్ష్మీనారాయణ నగర్లోని కరాటే కోచ్ టీ ఈశ్వరరావు వద్ద మూడేళ్లుగా శిక్షణ పొందుతున్నాడు. తొమ్మిదేళ్ళ వయస్సు నుంచి వరుసగా జిల్లా అంతటా జరిగిన కరాటే పోటీల్లో పాల్గొని అండర్ 10, అండర్ 14 విభాగాల్లో బంగారు పతకాలు సాధించాడు. కేవలం రెండు ఏళ్లలో సుమారు 20 పోటీల్లో పాల్గొని బంగారు పథకాలు సాధించాడు. చిన్న వయస్సులో కరాటే పై ఉన్న మక్కువతో శ్రద్ధగా శిక్షణ పొందుతూ వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు చిన్నారి కరాటే కింగ్ సాయి సంతోష్.



### తల్లిదండ్రులు ప్రోత్సాహంతో...

అంత చిన్న వయస్సులో కరాటే పై తన కుమారుడికి ఉన్న మక్కువను గుర్తించిన తల్లిదండ్రులు లక్ష్మీ, గణేష్. ఒక భర్త దుఃఖంలో కూలి పనులు చేసి భార్య భర్తలు కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడినప్పటికీ, స్తోమత లేకపోయినప్పటికీ మూడేళ్లుగా కుర్రాడికి కరాటేలో శిక్షణ ఇప్పిస్తూ పోటీల్లో వరుస విజయాలు సాధించడంతో ఆనందంతో ఉబ్బితబ్బిపై తమ ఆర్థిక కష్టాలను సైతం మరిచిపోతున్నారు. అయినప్పటికీ మరో రెండు మూడు నెలల్లో ఇతర రాష్ట్రాలలో నిర్వహించే పోటీలకు పంపించాల్సి రావడంతో పెద్దలు, రాజకీయ నాయకులు ఎవరైనా కాస్త ఆర్థిక సహాయం చేసి తమ పిల్లాడి భవిష్యత్తుకు సహాయం చేయాలని విన్నవించుకున్నారు.

# యువతే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలు

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి యువతే ప్రధానభూమిక పోషిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి జోన్ 3 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మారోజు సంజీవకుమార్ 36వ జన్మదినం సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసారు. విశాఖలో ఉన్న ఎమ్మెల్యే నివాసం వద్ద మారోజు సంజీవకుమార్ తో కేక్ కట్ చేయించి దుస్సాలువతో సత్కరించారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి యువత పార్టీకి వెన్నెముకగా నిలిచిందని గంటా శ్రీనివాసరావు అన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ మొదటిసారి ఎన్నికల్లో పాల్గొనేటప్పుడు 90 శాతం మందికి కొత్తవారికి చట్టసభల్లోకి వెళ్లేందుకు అవకాశం ఇచ్చారని అందులో యువతతే ప్రధానపాత్ర అని అన్నారు. అప్పటినుండే రాష్ట్రంలో రాజకీయ చైతన్యం మొదలయిందని అన్నారు. నా 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో కూడా యువత ప్రత్యక్షపాత్ర పోషించిందని అన్నారు. సంజీవకుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు కుటుంబసమేతంగా మరెన్నో జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రాజబాబు, గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు. భీమిలి పార్టీ కార్యాలయంలో కూడా గంటా నూకరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న, అర్ధపాకల గురునాధ్, గండిబోయిన పోలిరాజు, నొల్లి రమణ, వియ్యపు పోతురాజు, జలగడుగుల మురళి, అప్పికొండ నర్సింగరావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, శ్రీనివాసరావు మాస్టర్, పైడిపల్లి నర్సింగరావు, కాసరపు ఎల్లాజీ, కర్రి శివ, వాసుపల్లి వంశీ, మహేష్, డింగి సత్యనారాయణ, అడ్వకేట్ యానాపు శ్రీను, వాడమొదలు తవుడయ్య, నాయుడు, చలపతి, సత్తరవు చిన్న, కాసరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం జిల్లాలో తాసిల్దారులకు పోస్టింగులు

## ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్ శ్యాం ప్రసాద్



**పార్వతీపురం, జులై 31, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో 20మంది తహశీల్దార్లకు పోస్టింగులు కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. సార్వత్రిక ఎన్నికలదృష్ట్యా ఎన్నికలకమిషన్ ఆదేశాలతో వివిధజిల్లాల కు వెళ్లిన తహశీల్దార్లు గతవారం జిల్లాకు తిరిగి రాగా వారికి బుదవారంఉదయం పోస్టింగులు కేటాయిస్తూ జిల్లాకలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్వతీపురం తహశీల్దారుగా జివి జనార్ధన్, సీతానగరం నకు పి. అప్పలరాజు, బలిజిపేట నకు ఆర్. ఉమామహేశ్వరరావు, భామిని నకు పి. సోమేశ్వరరావు, సీతంపేట తహసిల్దారుగా ఎం.అప్పారావు, పాచిపెంట నకు డి.రవి, కురుపాం తహసిల్దారుగా ఎం.రమణమ్మ, పాలకొండ నకు ఆర్. బాలమురళీకృష్ణ, గరుగుబిల్లి తహసీల్దారుగా ఎం. భుజంగరావు, కొమరాడ తహసిల్దారుగా జె.రాములమ్మ, గుమ్మలక్ష్మీపురం తహసీల్దార్ గా ఆర్. రమేష్ కుమార్ ,జియ్యమ్మవలస తహసీల్దారుగా డీవీ సీతారామయ్యలను నియమిస్తూ జిల్లాకలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్వతీపురం కలెక్టరేట్ పరిపాలన అధికారిగా ఎం.సావిత్రి, పార్వతీపురం ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిగా ఎస్.నరసింహమూర్తి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఈ, ఎఫ్, జి సెక్షన్ సూపరింటెండెంట్ గా జి శ్రీరామ్మూర్తి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ స్పెషల్ తహసీల్దారుగా ఎన్ భాస్కరరావు (పార్వతీపురం), కె.ఆర్.ఆర్.సి స్పెషల్ తహసిల్దారుగా వి. రామస్వామి (పాలకొండ), పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ డి, హెచ్ -సెక్షన్ సూపరింటెండెంట్ గా ఎన్ శివన్నారాయణ, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ సి-సెక్షన్ సూపరింటెండెంట్ గా సి.హెచ్ రాధాక్రిష్ణలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# మున్సిపల్ అధికారులను నిలదీసిన కౌన్సిలర్స్

## రస బసగా మున్సిపల్ సమావేశం

**సాలూరు, జూలై 31, మేజర్‌న్యూస్:** మున్సిపల్ అధికారులు పనితీరు బాగోలేదని కౌన్సిలర్స్ నిలదీయడం జరిగింది. బుధవారం ఉదయం మున్సిపల్ చైర్ పర్సన్ ఈశ్వరమ్మ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశము జరిగింది వాడిగా వేడిగా సమావేశము జరిగింది ప్రతిపక్ష కౌన్సిలర్స్ గిరి రఘు మాధవరావు మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో 20 నెంబర్ షాపు లీసుదారుడు 20 17 నుండి షాపు నడుపుతున్నారని రూపాయలు అద్దె చెల్లించలేదని మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు రెవెన్యూ అధికారులు ఎందుకు అద్దె వసూలు చేయడం లేదని అధికారులను నిలదీశారు మేనేజర్ శ్రీరామ్ మూర్తి లీజుదారుడుకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని కమిషనర్ ప్రసన్న వివరాలు తెలియజేయాలని కోరారు మున్సిపల్ అధికారులు పనితీరు బాగోలేదని కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని వైస్ చైర్ పర్సన్ జె దీప్తి అన్నారు మున్సిపల్ ప్రభుత్వ వాహనాలు ట్రాక్టర్లకు డీజిల్ రోజుకు 70 లీటర్లు వాడుతున్నట్లుగా రికార్డుల్లో బిల్లులు చూపించారని ప్ర జ దనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతుందని అన్నారు 16వ వార్డు కౌన్సిలర్ రాపాక మాధవరావు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ పోలీస్ శాఖ సంబంధిత అధికారులు సమావేశానికి ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు సమావేశానికి అధికారులు వస్తే సమస్యలు తెలియజేస్తామని అన్నారు గిరి రఘు మాట్లాడుతూ షాప్ నెంబర్ 20 లీజిదారుడికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని మేనేజర్ శ్రీరామ్ మూర్తిని నిలదీశారు రెవెన్యూ అధికారులు అద్దె వసూలు చేయకుండా 20 నెంబర్ షాప్ ఖాళీగా ఉందని రికార్డుల్లో చూపించారని కమిషనర్ కు తెలిపారు వైస్ చైర్ పర్సన్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఇంటి పనులు ఖాళీ స్థలాలపై పన్నులు ప్రకటన పనులు అధికారులు ఎందుకు వసూలు చేయడం లేదని అధికారులు నిలదీశారు రెవెన్యూ ఇన్స్పెక్టర్ డీజిల్ బిల్లు 70 లీటర్లు చూపించి ప్రసాదాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆర్ ఐ పై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు మేనేజర్ ఆర్ ఐ విధులు సక్రమంగా నిర్వహించకుండా గిరి రఘు మాట్లాడుతూ షాప్ నెంబర్ 20 కమిషనర్ సమక్షంలో షాపుకు తాళం వెయ్యాలని కౌన్సిలర్స్ అధికారులు నిలదీశారు మున్సిపల్ సమావేశం అనంతరం మేనేజర్ శ్రీరామ్ మూర్తి కౌన్సిలర్లు 20 నెంబర్ షాపులు పరిశీలించారు లీజిదారుడు షాపుకు తాళం వేసి మూత వేయడం జరిగింది తాళాలు వేసి ఉన్న షాపును పోలీసులు సమక్షంలో మేనేజర్ శ్రీరామ్ మూర్తి షాపుకు ఉన్న తాళాలు విరగ కొట్టి షాపును పరిశీలించారు షాపులు ఖాళీ కుర్చీలు ఉన్నాయి 20 నెంబర్ షాపుకు మున్సిపల్ అధికారులు తాళాలు వేసి షాపును స్వాధీనం చేసుకున్నారు కమిషనర్ ప్రేమ ప్రసన్న మాట్లాడుతూ షాప్ యజమానికి నోటీసులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు శాంతించారు ఈ సమావేశానికి మున్సిపల్ అన్ని శాఖలు అధికారులు పాల్గొన్నారు.



# ఎంఎస్ఎఫ్-4ను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్-4 పరిధిలో గల మున్సిపల్ సూయేజ్ ఫామ్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 4వ జోన్ పరిధిలోని ఎం.ఎస్.ఎఫ్ ను టర్నర్స్ చౌల్ట్రీ, కే.జి.హెచ్ వద్ద నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్" లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోన్-4 లో గల పలు వార్డుల నుండి నిత్యం క్లాప్ వాహనాల ద్వారా సేకరిస్తూ ఎంఎస్ఎఫ్-4 నకు నిత్యం తరలిస్తున్న వ్యర్థాల ప్రక్రియను పరిశీలించారు. అలా నిత్యం సేకరిస్తున్న వ్యర్థాలను నేల పై వేయడం వలన భూమికి హాని కలగడమే కాకుండా ఎక్కువగా దుర్వాసన వచ్చే అవకాశము వుందని, అందుకు ప్రత్యేకముగా నాణ్యమైన పరదాను ఏర్పాటు చేసి ఆయా వ్యర్థాలను వెంటనే క్లోజ్డ్ కాంపాక్టరు వాహనలకు అందించే ప్రక్రియను జరపాలని, అంతేకాకుండా ఇకపై సేకరించిన వ్యర్థాలను నేలపై వేయకుండా ఆధునికరమైన మొబైల్ కాంపాక్టరు వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని మెకానికల్ పర్యవేక్షక ఇంజినీరుకు కమీషనరు ఆదేశించారు. నిత్యం వేరుచేసిన వ్యర్థాలను ప్రతి ఇంటి నుండి, వాణిజ్య సముదాయల నుండి సేకరించి సూయేజ్ ఫామ్ నుండి క్లోజ్డ్ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించే ప్రక్రియ జిపిఎస్ విధానం ద్వారా తప్పకుండా జరపాలని, ఆ సమీపం లో వున్న గార్బేజ్ ఈ వాహనాల చార్జింగు స్టేషన్ ను సందర్శించి ఒక వాహనానికి సంబంధించిన బ్యాటరీ చార్జింగునకు ఎంత సమయం పడుతుందని ఆరా తీసి నిర్ణీత సమయానికే ప్రతి వాహనానికి చార్జింగు బ్యాటరీలను వెంటనే అందించే ప్రక్రియ జరిగేలా చర్యలు చేపట్టాలని అదనపు కమీషనరు డా.వి.సన్యాసిరావుకు కమీషనరు ఆదేశించారు. అనంతరం టర్నర్స్ చౌల్ట్రీ, కేజీహెచ్ వద్ద నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్" లలో వాష్ రూమ్, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ మొదలైన సదుపాయాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసి అన్ని పనులను త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టేలని పర్యవేక్షక ఇంజినీరు సత్యనారాయణరాజుకు కమీషనరు ఆదేశించారు. ఈ పర్యటనలోజీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రసాద్ రావు, కార్య నిర్వహక ఇంజనీర్లు సంతోషి, దిలీప్, ఏ.ఎం.ఓ.హెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రావికమతంలో పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

## ఎండిఓ బానోజీరావు



**రావికమతం, జూలై 31, మేజర్‌న్యూస్:** మండలంలో ఆగస్టు1 గురువారం నాడు సామాజిక పెన్షన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో బానోజీరావు తెలిపారు. మండలంలో వివిధ కేటగిరీలకు చెందిన 12 వేల 276 మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. విరికి సంబంధించి 5 కోట్ల 22 లక్షల 28 వేల రూపాయలు నిధులు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే పెన్షన్ పంపిణీకి మండల పరిషత్, రెవెన్యూ, ఐసిడిఎస్, సచివాలయం, ఆరోగ్య శాఖకు చెందిన 189 మంది ఉద్యోగులను ఎంపిక చేసేమన్నారు. వీలైనం తవరకు మొదటి రోజే పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

# వీఆర్వోపై దాడి అమానుషం

## -చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం తగదు -దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి :వి.ఆర్.ఓల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ల అప్పలనాయుడు



**నరసన్నపేట, జూలై 31, మేజర్‌న్యూస్:** బూర్జ మండలం ఓవి పేటకు చెందిన విఆర్ఓ వేపరి లక్ష్మీనారాయణపై దాడి చేయడం అమానుషమని, విధి నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించి వెళుతున్న వీఆర్వో పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులపై ఈ తరహా దాడులకు పాల్పడాలంటే భయపడే పరిస్థితి ఉండేలా కఠిన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఉద్యోగి పట్ల వ్యక్తిగత కక్షతో ఎప్పుడో జరిగిపోయిన వ్యవహారం కోసం కక్షపూరితంగా వ్యవహరించి దాడి చేసిన ఆర్మీ ఉద్యోగిపై , ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని వీఆర్వోల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ అప్పలనాయుడు డిమాండ్ చేశారు. దాడిలో గాయపడ్డ వీఆర్వో లక్ష్మీనారాయణ ను రిమ్స్ లో పరామర్శించిన వీఆర్వోల బృందం, వీఆర్వోల సంఘ ప్రతినిధులు దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. వీఆర్వో ని పరామర్శించిన వారిలో వీఆర్వోల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ల అప్పలనాయుడు, మండల అధ్యక్షులు పంగ వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి గవరయ్య, ఏపీజిఏ అధ్యక్షులు తాతబాబు, రాంబాబు వీఆర్వో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ ఒక కుదుపు లాంటిది

## -ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందదాయకంగా గడపండి
## -జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ ఒక కుదుపు లాంటిదని, ఉద్యోగ విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని ఆనందదాయకంగా కుటుంబంతో గడపాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సుదీర్ఘకాలం జీవీఎంసీలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అధికారులను, ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని, ఉద్యోగ విరమణ ఒక కుదుపు లాంటిదని, ప్రతీ ఉద్యోగి రోజులో 80 శాతం తమ సంస్థ కొరకు పని చేస్తారని నేటితో అది ఖాళీ అయిపోయినందున వారికి ఒక విధమైన షాక్ లా అనిపిస్తుందని, ఇకపై వారు వారి కుటుంబ సభ్యులతో ప్రతీ రోజూ ఆనందదాయకంగా గడపాలని తెలిపారు. మనమంతా ఒకే కుటుంబంలా మంచి మానవ సంబంధాలతో ఒకే చోట విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఉద్యోగ విరమణ చేసిన నాటికి మీ స్థానంలో మీరు నిర్వర్తించే పనిని మరొకరికి నేర్పించి, స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. మన కుటుంబంలాంటి సంస్థ నుండి ఒక మనిషి శాశ్వతంగా వెళుతుంటే వారిని తగిన విధంగా గౌరవించడం మన సాంప్రదాయమని కమిషనర్ తెలిపారు. నేదు ఉద్యోగ విరమణ పొందిన వారిలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి .రవి కృష్ణంరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు కె.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ బాబు, జి.చక్రవర్తి, మజ్దూర్ పి.పెద్ద అప్పారావు, పీహెచ్ వర్కర్లు అప్పారావు, కనకమ్మ, సముద్రం రాజు, బాల్యం టీచర్ సుశీల, ఎం టి ఎస్ భ్రమరాంబలను కమిషనర్ దుశ్శాలువతో, పూలమాల, జ్ఞాపికతో సత్కరించారు. వారికి అందవలసిన ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును 24 లక్షలను అందించి కమీషనరు అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమం లో అదనపు కమీషనర్లు డా.వై శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పిడియుసిడి ఫణిరామ్, ఎ.ఒ పి.పద్మజ, జెమ్స్ అసోషియేషన్ ప్రతినిధులు ఎ.అప్పలరాజు, ఎ.అప్పలనాయుడు, సన్యాసిరావు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి ఐదు రక్త సేకరణ

# కేంద్రాల ద్వారా రక్తనిధి సేకరణ

## -హాజరైన సౌత్ ఏసీపీ త్రినాథ్, గాజువాక సీఐ శ్రీనివాస్
## -విజయవంతమైన రక్తదాన శిబిరం




విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్: సామాజిక సేవలో భాగంగా గాజువాక వెంకీ బాయ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాత గాజువాకలో బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఒకేసారి ఐదు రక్త సేకరణ కేంద్రాల ద్వారా సిబ్బంది యువత నుంచి రక్తాన్ని సేకరించారు. శ్రీలక్ష్మీ ఫర్నీచర్ అధినేత తిరిమిరెడ్డి వెంకటేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ టి. త్రినాథ్, గాజువాక సీఐ శ్రీనివాసరావు హాజరై రక్తదాతలకు అభినందన పత్రాల్ని అందజేశారు. ఈ సందర్భంగా వందే భారత్ బ్లడ్ బ్యాంక సంస్థ ప్రతినిధి వినోద్ బాలు మాట్లాడుతూ ఒకరి జన్మదినాన్ని ఎంతో మందికి పునర్జన్మనిచ్చేలా పెద్ద ఎత్తున రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అన్ని దానాల్లో రక్తదానం గొప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉరుకూటి చైతన్య, మోహన్, సాయి, తంకల సతీష్, కోవిలపల్లి జోగి నాయుడు, చంద్రమౌళి, ఎన్టీఆర్ మెమోరియల్ బ్లడ్ బ్యాంక్, వందే భారత్ బ్లడ్ బ్యాంక్, అమ్మ బ్లడ్ బ్యాంక్, న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్, సంజీవినీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**పలాస, జూలై 31, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన టెక్స్ట్ పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్ లను శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా ఈరోజు( బుధవారం )పంపిణీ చేశారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఈ పుస్తకాలు ఉంటాయని మంజూరు చేసిన ప్రభుత్వానికి కళాశాల ప్రిన్సిపాల్ సింహంభట్ల నాగ కుమారి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగ కుమారి కళాశాలలో మౌళిక సదుపాయాలు, సిబ్బంది కొరత వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే రమణమూర్తి ఈ విషయమై స్పందిస్తూ ఉన్నత అధికారులకు విషయాన్ని తెలియజేసి వీలైనంత తొందరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగేంద్రశర్మ, వెంకటలక్ష్మి, ధనుంజయరావు, శాంతి స్వరూప్ పాల్గొన్నారు.

## కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

## ఇన్వెస్టిట్యూర్ సెరమనీ వేడుకలు



**పాయకరావుపేట, జూలై 31, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పట్టణంలో ఉన్న కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ఇన్వెస్టిట్యూర్ సెర మనీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ క్యాబినెట్ ఎన్నికల్లో ఎన్నికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సిస్టర్ సంతాన థామస్,సిస్టర్ ధంకమే జాన్,సిస్టర్ ఫిలో జోసెఫ్ విద్యార్థులను అభినందించి బ్యాడ్జీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పి. ఈ. టి శ్రీను,వరహాలు,సిస్టర్ వేణి, స్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జి .మాడుగుల, జూలై 31, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పరిశీలించారు. బుధవారం ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి వి. అభిషేక్ తో కలిసి కుమ్మిడి సింగి కల్వర్టును, బొంజంగి కల్వర్టులను పరిశీలించారు. దెబ్బ తిన్న కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మండలంలో వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాలకు కూలిపోయిన ఇళ్లను అన్యుమిరేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివి ఆర్ ఎం.రాజు , తాహసిల్దార్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ భకాయిలు చెల్లించాలని

## కంచాలు పట్టుకోని వినూత్న రీతిలోఅందోళన



**కే కోటపాడు, జూలై 31, మేజర్‌న్యూస్:** గ్రామీణ ఉపాధి హామీ భకాయిలు వెంటనే చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న,జిల్లా నాయకులు బిటి దొర డిమాండ్ చేసారు,అనకాపల్లి జిల్లా కే. కోటపాడు, దేవరాపల్లి మండలం లోని ఉపాధి భకాయిలు చెల్లించాలని కంచాలు పట్టుకోని వినూత్న రీతిలో.. తిండి అయిన పెట్టండి, భకాయిలైన చెల్లించాలని పెద్ద ఎత్తున,అందోళన చేసారు, అనంతరం వారు మాట్లాడారు, జిల్లాలోని దాదాపుగా 4 వారాలు నుండి 8 వారాలు వరకు 50 కోట్లు,వరకు భకాయిలు చెల్లించవలసి ఉందన్నారు. కావలనే కేంద్ర ప్రభుత్వం కూలిలను నిర్లక్షం చేస్తుందని తెలిపారు, గతమూడు సంవత్సరాలు నుండి కూలిలకు ఇవ్వవలసిన సమ్మర్ ఎలవెన్స్ తట్ట, గుణపాం, పార,మంచి నీళ్ళు, మేడికల్ కిట్లు, టెంట్లు, పనిముట్లు కు డబ్బులు కత్తిరించడం జరిగిందన్నారు, చేసిన పనికి అయిన సక్రమంగా బిల్లులు చెల్లించడం లేదన్నారు, పనులు నిలుపుదల చేసి నాలుగు వారాలు అయితే అప్పటికి ఇవ్వవలసిన ఎనిమిది వారాలు నుండి బిల్లులు చెల్లించ లేదన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో కేటాంపులు తగ్గించారని తెలిపారు. 93 వేలుకోట్లు ఉన్న బడ్జెట్ ను 86 వేల కోట్లుకు కుదించి,మేటిరియల్ చార్జీలు పెంచే సారని తెలిపారు, రోజుకి 600 కూలి,సంవర్సానికి రెండువందలు రోజులు పని కల్పించాలని అన్నిరకాల ఎలవెన్స్ లు ఇవ్వాలని పెండింగ్ భకాయిలు, చెల్లించాలని,లేని పక్షంలో జిల్లాలోని కూలిలను కూడా గట్టి జిల్లా ఉపాధి హామీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపాడాతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.నాగేశ్వరరావు, కె. రాము వార్డుమెంబురు పంది దుర్గా, బి. సూర్యనారాయణ,పి,దేముదు సోము. సింహాచలం,పందిశ్రీరాం తో పాటు అధిక సంఖ్య లో మహిళలు కూలీలు పాల్గొన్నారు.

## శతశాతం పింఛన్ల పంపిణీకి చర్యలు

### ఎంపీడీవో ఎస్. అప్పలరాజు



**దేవరాపల్లి, జులై 31, మేజర్‌న్యూస్:** ఆగస్టు 1న ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్? భరోసా పెన్షన్లు పంపిణీ చేయాలని ఎంపీడీవో ఎస్. అప్పలరాజు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో సమావేశమయ్యారు. ఆగస్టు నెలకు మండలంలోని 10 వేల 293 మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ కోసం రూ. 4 కోట్ల 17 లక్షల 50వేల 500 విడుదల చేశామని చెప్పారు. ఆగస్టు 1వ తేదీనే 96 శాతం, 2వ తేదీతో 100 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. పెన్షన్లు పంపిణీలో 191 సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొంటారన్నారు. పెన్షన్లు పంపిణీలో ఎవరైనా అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. తక్షణమే రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేసి, గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. విద్యుత్ స్తంభాల వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తీసే ముందు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి వాటిని తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సంతోష్ నళిని పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో సీ హెచ్ ఓ సూరప్పడు ఆదర్శనీయం

### సీ.హెచ్.ఓ సూరప్పడుకి ఘనంగా పదవీ విరమణ సభ



**గుర్ల, జూలై 31, మేజర్‌న్యూస్:** సమాజ సేవయే పరమావధిగా నలభై ఏళ్లపాటు సీ హెచ్ ఓ గా విధులు నిర్వర్తించిన గుర్ల పి. హెచ్. సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరుగా పని చేసిన నక్కా సూరప్పడు వైద్య సిబ్బందితో పాటు అందరకీ ఆదర్శనీయమని ఎంపీడీఓ వెంకటరమణ వ్యాఖ్యానించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం సమావేశ భవనంలో గుర్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరుగా విధులు నిర్వహించి రిటైర్ అయిన నక్క సూరప్పడుకు పీ. హెచ్.సీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో ఒడుదొడుగులు ఎదుర్కొంటూ, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడంలో ఆయన ఆదర్శనీయమన్నారు. ముఖ్యంగా విధి నిర్వహణలో క్రమ శిక్షణ, సమయపాలన, పట్టుదల, అంకితభావంతో పని చేసే తత్వం , ఎదుగుతూపాటు ఒదిగే లక్షణాలల్లో ఆయనను చూసి నేర్చుకోవచ్చన్నారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ సూరప్పడు ఆసుపత్రికి వచ్చిన రోగులతో పాటు వైద్య సిబ్బంది ఆదర్శప్రాయమన్నారు. హెల్త్ సూపర్ వైజర్ ఉమా సభ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో ముందుగా సీ హెచ్ ఓ సూరప్పడు, కృప దంపతులకు దుస్సాలువ కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ పద్మావతి సన్మాన పత్రం అందజేశారు. అంబేద్కర్ ఇండియా మిషన్ విజయనగరం జిల్లా ఇంచార్జి అద్దూరి సీతబాబు, కన్వీనర్ కెల్లా భీమారావులు తమ ఎయిమ్ సంఘ సభ్యులతో కలిసి సన్మాన గ్రహీతకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, గుర్ల పీ హెచ్ సి వైద్యాధికారులు డా. చెన్నైజి, డా.కే శ్రీధర్, తెట్టంగి పీ హెచ్ సి వైద్యాధికారి డా.స్వప్న కుమారి,హెూమియోపతిక్, నేచురోపతి వైద్యాధికారులు డా. వెంకట మధు, డా.రజిత లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక లేక ఆందోళనలో గృహ యజమానులు



**కే కోటపాడు, జూలై 31, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించిన ఉచిత ఇసుక పథకం పేద,మద్య తరగతి వర్గానికి అందుబాటులో రాక గృహాలు అన్ని మధ్యలోనే ఆగిపోయి ఉన్నాయి. నిర్మాణ పనులు ఆగిపోవడం వలన ఎంతో ఆందోళన లో గృహ యజమానులు ఉన్నారు. అలాగే ఇసుక అందుబాటులో లేకపోవడం వలన గృహ యజమానులు పనులు చేయకపోవడం వలన భవన నిర్మాణ కార్మికులకు కూలీ లేక పనులు లేకపోవడం వలన కుటుంబ పోషణ కష్టమై ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గానీ స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ గాని, కూటమి నాయకులు గాని, వెంటనే స్పందించి ఇసుకను అందుబాటులోకి తెచ్చేలాగా ప్రయత్నం చేస్తారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రొంగలి ముత్యాల డిమాండ్ చేశారు. తొందరలోనే ఇసుకని అందుబాటులో తీసుకురాని ఎడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అప్పటికే స్పందించక పోయిన యెడల ఆందోళన ఉధృతం చేస్తామని, హెచ్చరించడం హెచ్చరిస్తున్నామన్నారు. సుమారు సంవత్సరం కాలంగా ఇసుకని గత ప్రభుత్వం గానీ, ఈ ప్రభుత్వం గానీ, అందుబాటులోకి తీసుకు రాకపోవడం వలన ఒకపక్క గృహ యజమానులు, మరోపక్క భవన నిర్మాణ కార్మికులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారు. కావున అధికార యంత్రాంగం స్పందించి ఇసుకని అందుబాటులో తీసుకురావాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుకను ఉచితంగా ఇస్తున్నాము అని ప్రకటించినప్పటికీ పెద్దేరు, కోనాం,రైవాడ మొదలగు నది పరివాహక ప్రాంతాలలో కేవలం ఎడ్ల బడ్లకు మాత్రమే అనుమతి ఇచ్చి ట్రాక్టర్లుకు అనుమతి ఇవ్వకపోవడంతో ఎడ్ల బళ్ళు అనేవి కేవలం నదీ పరివాహక ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల వరకు మాత్రమే ఇసుకను అందించగలవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఉచిత ఇసుక ఏర్పాటు చేయాలని రొంగలి ముత్యాల నాయుడు కోరారు.

# ప్రతి కౌలు రైతు సిసిఆర్‌సి ధ్రువ పత్రం పొంది ఉండాలి

### మండల వ్యవసాయ అధికారి: సోమశేఖర్



**కే కోటపాడు, జూలై 31, మేజర్‌న్యూస్:** సాగు చేస్తున్న ప్రతి కౌలు రైతు కూడా సి సి ఆర్ సి క్రాప్ కల్టివేటర్స్ రైట్ కార్డు కౌలు చేస్తున్న ధ్రువ పత్రం ను తప్పనిసరిగా పొందివుండాలని మండల వ్యవసాయధికారి సోమశేఖర్ తెలిపారు. బుధవారం ఉదయం అలమండ కోడూరు లో రైతులకు కౌలు రైతు ధ్రువపత్రం అందచేశారు. ఈ సి సి ఆర్ సి కార్డు తీసుకున్న రైతులకు పంట పెట్టుబడి సహాయం, క్రాఫ్ ఇన్సూరెన్సు మరియు ధాన్యం సేకరణ వంటి కార్యాక్రమాలకు అర్హులని చెప్పారు. ఈ కార్డు ను గ్రామం లో ఉన్న రైతు సేవ కేంద్రం అధికారి కి దరఖాస్తు చేసుకున్నాక గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా పొందగలరని, దరఖాస్తుకు కౌలు రైతు యొక్క ఆధార్, బ్యాంకు అకౌంట్, ఫోటో, ఫోన్ నెంబర్ ఉండాలని, అలాగే భూమి గల అసామి యొక్క పట్టాదారు పాసుబుక్ కాపీ, ఆధార్, ఇద్దరిమధ్య అగ్రిమెంట్ ఉంటే చాలని, భూమి గల ఆశామికి కౌలు రైతు పత్రం ఇవ్వడము వల్ల ఎటువంటి ఇబ్బంది కానీ, నష్టం కానీ, ఉండదని ఈ కార్డు యొక్క గడువు కేవలం 11 నెలలు మాత్రమే నని చెప్పారు. తరవాత రెన్యువల్ చేసుకోవాలని లేనిచో కార్డు వాడుక కు పనికిరాదని వివరించారు.. ఇదే విధంగా కాయకూరలు పండ్ల, రైతులు కూడా పొందవచ్చని తెలిపారు. ఇప్పటివరకు 20 రెవెన్యూ గ్రామాలలో 70 సి సి ఆర్ సి పత్రాలను అందచేశామని చెప్పారు. ఈ కార్యక్రమం లో అలమండ కోడూరు వి. ఆర్, ఓ, సెక్రటరీ, ఎంపీఈవో విజయ్, రైతు లెక్కల దేముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో మండలాభివృద్ధికి కృషి

### - నూతన ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి

### - ఎంపీపీ దంపతులను సత్కరించిన వైసిపి శ్రేణులు



**దేవరాపల్లి, జులై 31, మేజర్‌న్యూస్:** మండల ప్రజలు, అధికారుల సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానని నూతన ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అన్నారు. ఇటీవల వైఎస్ఆర్ సీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు, వైస్ ఎంపీపీ -1 చింతల బుల్లి లక్ష్మి కి ఎంపీపీ బాధ్యతలను అప్పగిస్తూ జడ్పీ సీఈవో ఈనెల 4న ఆదేశాలు జారీ చేశారు. ఎంపీపీ ఎన్నిక జరిగే వరకు ఎంపీపీగా బుల్లి లక్ష్మీ వ్యవహరిస్తారని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ మేరకు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని మండల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రైవాడ జలాశయం వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షులు బూరె బాబురావు అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుల్లి లక్ష్మి, ఆమె భర్త ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల వెంకటరమణను మండలంలోని వివిధ గ్రామాల వైసిపి సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సభలో ఎంపీపీ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను చేపట్టి చిత్తశుద్ధితో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి సత్యం, వైస్ ఎంపీపీ -2 ఉర్రుకుల గంగా భవాని, వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరి నాయుడు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు నారాయణమ్మ, వైసిపి నాయకులు కె.వి రమణ, రమాదేవి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవధాన్యాలు సాగుతో భూమికి సారవంతం

### -ఏవో రేగిడి విజయభారతి వెల్లడి

### -ఖడ్గవలస గ్రామంలో పంట కోత ప్రయోగం



**గరుగుబిల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** నవధాన్యాలు సాగుతో భూమి సారవంతం అవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి అన్నారు. మండల పరిధిలోని ఖడ్గవలస గ్రామంలో బుధవారం నవధా న్యాలు వేసిన రైతు పొలంలో పంటకోత ప్రయోగంను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు సమక్షంలో ఏవో విజయభారతి చేపట్టారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ పంట కోత ప్రయోగం లో ఒక ఎకరానికి 5టన్నులు పచ్చిరొట్ట ఎరువు లభిస్తుంద న్నారు. దీనివల్ల వరి పంటకు ఎరువులు వాడకం తగ్గుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంలోని 20 నుంచి 30 రకాల విత్తనాలు అయిన నవధా న్యాలు వేసుకుని, 40 రోజుల లోపు భూమిలో కలియదున్నడం వలన ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా లభి స్తాయన్నారు. అదే విధంగా భూమి సారవంతం చెందడంతో పాటు పంటల దిగుబడులు అధికంగా రావడం వలన రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ఇలా వేసు కోవడం వల్ల పెట్టుబడులు తగ్గి , దిగుబడులు పెరుగుతాయన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు లభించడం వలన, వినియోగదారులకు, ఉత్పత్తి దారులకు సమిష్టి ప్రయోజనం కలగడంతో పాటు అందరి యొక్క ఆరోగ్యాలు బాగా ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసా యానికి ప్రాముఖ్యత ఇవ్వడం వలన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ రకాల మొక్కలు వేరులోతు, పెరుగుదల, ఆకుల పరిమాణం, ప్రదర్శించి రైతులకు ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది శ్రీను , పోలినాయుడు, గౌరునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయంలో మున్సిపాలిటీలో అభివృద్ధి నిలిచిపోయింది

### అభివృద్ధికి నోచుకోని నర్సీపట్నం

### మున్సిపాలిటీను అభివృద్ధి చేయాలని కోరుతూ

### స్పీకర్ అయ్యన్నను కోరిన టిడిపి కౌన్సిలర్లు



**నర్సీపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కమిషనర్కు కక్కుర్తి పడి పురపాలక సంఘం అభివృద్ధి చేయకుండా నిలిపివేసిందని వైసీపీ కమిషన్ల పనులు మాత్రమే చేసి పురపాలక సంఘం నిధులు దోచుకున్నారని దోచుకున్నారని టిడిపి కౌన్సిలర్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు వినత పత్రాన్ని అందజేశారు పురపాలక సంఘాన్ని అభివృద్ధి చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గణేష్ కమీషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇచ్చారు. అని తెలిపారు ప్రస్తుతం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్నదని తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. డ్రైనేజీలతో పాటు రోడ్లు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని కౌన్సిలర్లు తెలిపారు. ఏడో వార్డులో నిర్మాణం చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి ముందే మరమ్మతులకు గురైంది అని దానిపై చర్యలు తీసుకోవాలని అయ్యన్నపాత్రుని కోరారు. దీనిపై విజిలెన్స్ తో విచారణ చేయించాలని స్పీకర్ను టిడిపి కౌన్సిలర్లు కోరారు.

## గ్రామ సింహాలను నియంత్రించాలని ఎంపీడీవోకి వినతి

### ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె వి రమణ



**దేవరాపల్లి, జులై 31, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న గ్రామ సింహాలను నియంత్రించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె. వి రమణ ఆధ్వర్యంలో ఎంపీడీవో అప్పలరాజుకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గ్రామాల్లో వీధి కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, ఈ మధ్యకాలంలో కొన్ని ప్రాంతాల్లో చిన్నపిల్లలు, స్కూల్ కి వెళ్లే పిల్లలను,ముసలి వాళ్ళను చంపేస్తున్నటువంటి సంఘటనలు మనం చూశామని, సంఘటనలు జరిగిన తర్వాత నివారణ చర్యలు చేపట్టడం కంటే ఆ తీవ్రతను తెలుసుకొని ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగ ఉంటుందని, రమణ బుధవారం అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామాల్లో వీటి హడావిడి, రాత్రి 8 దాటితే మరీ ఎక్కువగా ఉంటుం దని, దేవరాపల్లి మండల కేంద్రంలో కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని అన్నారు. ఎంపీడీవో వెంటనే స్పందించి, గ్రామాల్లో గ్రామ సింహాల నియంత్రణకు పంచాయతీ కార్యదర్శులకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కొరుప్రోలు శ్రీను, గంగ వంశం సంతోష్, చొక్కాకుల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని స్కూల్‌ల

## యాజమాన్య కమిటీ ఎన్నికల షెడ్యూల్

### ఉపాధ్యాయులకు సూచనలు అందించిన ఎంఈఓ



**కే కోటపాడు, జూలై 31, మేజర్‌న్యూస్:** మండలంలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నిక నిమిత్తం ఉపాధ్యాయులకు సూచనలు,సలహాలు, ఇచ్చామని ఎం ఈ ఓ ప్రసాద్ తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం సమావేశం ఏర్పాటుచే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ నిబంధనలు, తెలియజేయడమైందన్నారు. ఎన్నికల ప్రకటన జారీ చేయుట1.8.2024 ఉదయం 10.00 గ "నోటీసు బోర్డులో ఓటర్ లిస్టు ప్రదర్శించుట, 1.8.24 మధ్యాహ్నము గం 02.00 ఓటర్ల లిస్టు పై అభ్యంతరాల స్వీకరణ మరియు పరిష్కారము, 05 08.24 ఉదయము గం 09 నుండి మధ్యాహ్నము 01.00వరకు నోటీసుబోర్డుపై ఫైనల్ ఓటర్ లిస్ట్ ప్రదర్శన, 05.08.24 మధ్యహ్నం గం 03.00నుండీ గం 04 00వరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల ఎన్నిక, 08.08.24.ఉదయం గం 07.00నుండి మధ్యహ్నం గం 01.00వరకు ఎస్ఎంసి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక, 08.08.24 మధ్యహ్నం గం01.30 ఎస్ఎంసి కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణ స్వీకారము, 08.08.24మధ్యహ్నం 02.00 ఎన్నిక కాబడిన ఎస్ఎంసి కమిటీ మొదటి సమావేశము, 08.08.24 మధ్యహ్నం 03.00నుండి03.30 అనంతరం కమిటీ చైర్మన్ లకు సన్మానాలతో ముగిస్తుందని చెప్పారు. ఈ షెడ్యూల్ ప్రకారంగా ఆసక్తి ఉన్న పిల్లల తల్లిదండ్రులు పాల్గొని ఎన్నికలకు సహకారం అందించాలని కోరారు.

## సెస్సు బకాయిలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలి

### -ఈవోపిఆర్డికి తెలియజేసిన గ్రంథాల నిర్వాహకులు మధుసూద నరావు -సెస్సు బకాయిలు గ్రంథాలయ సంస్థకు జమ చేయాలి



**గరుగుబిల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావుకు స్థానిక శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు బుధవారం తెలియజేశారు. ఈమేరకు గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు రావలసిన సెస్సు బకాయి లను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చెల్లించేలా తగు చర్యలు చేపట్టాలన్నా రు. గ్రామ పంచాయతీ ల నుంచి గ్రంథాలయ సంస్థకు 8 శాతం బకాయిలను జిల్లా గ్రంథాల యసంస్థకు జమ చేయాల్సి ఉంద న్నారు. ఈసందర్భంగా ఈ వో పీ ఆర్ డి గోపాలరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్సు బకాయిలను త్వరితగతిన చెల్లించేలా చర్యలు చేపట్టనున్నామని పేర్కొన్నారు.

# అధికారులు లేక..?

### సమావేశంలో అంగన్వాడీల తీరు



**పార్వతీపురం రూరల్, జూలై 31, మేజర్‌న్యూస్:** ఉన్నతాధికారులు లేకపోవడం తో మాసాంతపు సమావేశాలకు వచ్చిన అంగన్వాడి కార్యకర్తలు వారి వారికి నచ్చినట్లు వ్యవహరించారు. కొంతమంది అయితే వ్యక్తిగత పనులకు రోడ్ల మీదే దర్శనము ఇవ్వగా,మరి కొంతమంది కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. అయితే బుధవారం జరిగిన ఈ సమావేశానికి సిడిపిఓ లేకపోవడంతో దీనిని నిర్వహించే బాధ్యతలు ఏ ఒక్కరూ తీసుకోలేదని చెప్పాలి. ఇన్చార్జి సిడిపిఓ ఉన్నప్పటికీ ఆమె దర్శనం లేకపోవడంతో సమావేశానికి వచ్చిన మున్సిపాలిటీ, మండలము యొక్క కార్యకర్తలు సమయాన్ని కబుర్లు చెబుతూ గడిపేశారు. ఎంత దూరం నుంచి మా శాంతపు సమావేశాలకి వచ్చినప్పటికీ సమావేశం సక్రమంగా నిర్వహించాల్సిన ఉన్నతాధికారి లేకపోవడంతో చివరకు సమయం వృధా కావడమే కాకుండా అంగన్వాడీల తీరని చూసి పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. ఎందుకు వచ్చామో ...ఎందుకు తిరిగి వెళ్తున్నామో తెలియక ఒక విధంగా కార్యకర్తలే చెవులు కొరుక్కుంటున్నారు . చేసేదేమీ లేక చివరకు కార్యాలయం యూ డి సి వారితో సమయం గడిపారు. ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చిన పలు ప్రశ్నల్లో కార్యకర్తల ముందు యూ డి సి ఉంచి వారి నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నం చేశారు. సమావేశానికి ఆయా సెక్టార్ పరిధిలోని ఏ ఒక్క అంగన్వాడి సూపర్వైజర్ కూడా హాజరు కాకపోవడం కొసమెరుపు.

## కసిమిలో వైద్య విశేష స్పందన



**గొలుగొండ, జూలై 31, మేజర్‌న్యూస్:** వాతావరణం లో మార్పుల వల్ల సీజనల్ గా వచ్చే వ్యాధులు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చీడిగుమ్మల పీహెచ్సీ వైద్యాధికారి ధనుంజయ్ సూచించారు మండలంలో కసిమి గ్రామంలో బుధవారం డాక్టర్ ధనుంజయ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలకు డిపి షుగర్ పరీక్షలతో పాటు మలేరియా ఇతర వ్యాధులు పరీక్షలు నిర్వహించారు అనంతరం వారికి అవసరమైన మందులను అందించారు ఈ వైద్య శిబిరంలో 35 మంది రోగులు చికిత్స చేయించుకున్నారని డాక్టర్ తెలియజేశారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గొర్లె మధుసూదనరావు ఎమ్. ఎల్. హెచ్. పి వెంకటలక్ష్మి ఏఎన్ఎం లోవలక్ష్మి ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభకు అవార్డుతో పురస్కారం



**ఆనందపురం, జూలై 31, మేజర్‌న్యూస్:** ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కీ రెండు అవార్డులు లభించాయి. గిడిజాల ఏ ఎన్ ఎం పొట్నూరి గంగాభవాని, బోయపాలెం ఆశ కార్యకర్త పంపాన వరలక్ష్మీ కీ ఈ అవార్డు లు లభించాయి. జిల్లాకలెక్టర్ ఎం ఎం హరి ఇంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు బుధవారం విశాఖపట్నం బిల్ జంక్షన్ లో జరిగిన వైద్య అధికారుల సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ వీరికి అవార్డులు అందచేశారు జనాభా నియంత్రణ కోసం తాత్కాలిక, శాశ్వత విధానాలు అమలు చేయడంలోనూ ఆసుపత్రి ప్రసవాలు చేయించడం లోనూ ప్రతిభ కనబరిచిన నందుకు వీరికి ఈ అవార్డులు లభించాయి. అవార్డులను అందుకున్న సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వర రావు, ప్రోగ్రాం అధికారులు జీవనరాణి, ఉమావతి, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ ఎం గంగు నాయుడు, షహనాజ్ సాధియా, సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి, జిల్లా కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం తదితరులు అభినందనలు తెలిపారు.

## అనుమానాస్పదంగా గిరిజన వివాహిత మృతి



**డుంబ్రిగుడ, జూలై 31, మేజర్‌న్యూస్:** మండలంలోని పోతంగి పంచాయతీ బల్లుగూడ గ్రామానికి చెందిన గిరిజన వివాహిత బంగురు దేవి (27) అనుమానస్పదంగా మృతి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. బల్లు గూడ గ్రామ సమీపంలో గల పొదల్లో పడి ఉండడం గమనించిన స్థానికులు ఫీడర్ అంబులెన్స్‌ని సమాచారం అందించడంతో ఫీడర్ అంబులెన్స్ హుటాహుటిన వెళ్లి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరలించడంతో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా మృతి చెందినట్లు వైద్యుడు రాంబాబు నిర్ధారించారు. ఈ మృతి సంఘటనపై స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేయాన్ని పోస్టుమార్టం నిమిత్తం అరకులో ఏరియా తరలించినట్లు వారు తెలిపారు.

## విద్యార్థిని వైద్యానికి ఫాబ్ ధనసహాయం




**భీమునిపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** స్థానిక తోటవీధికి చెందిన డిగ్రీ విద్యార్థిని రాకోతు నిత్యశ్రీ హృదయ సంబంధమైన వ్యాధితో బాధ పడుతోందని తెలుసుకున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) వారు పదివేల రూపాయల ధనసహాయం అందించారు. గత కొంత కాలంగా ఈ వ్యాధితో ఇబ్బంది పడుతున్న నిత్యశ్రీకి విశాఖలో వైద్యం చేయించారు. అయితే ఇప్పుడు ఆమెకు హైదరాబాద్ లో లేజర్ చికిత్స చేయాల్సివుందని దానికి సుమారు రెండు లక్షల దాకా ఖర్చు అవుతుందని ఆమె తల్లి తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) సభ్యులు స్పందించి పదివేల రూపాయలు ఆందజేయడంతో ఆమె కృతజ్ఞతలు తెలియజేస్తూ, దాతలు తమను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, రమణరావు కట్టమూరి, గోపి మారోజు పాల్గొన్నారు.

## అన్నదాతకు సాగునీరు

### -ప్రతి చేనుకు నీరందించే సంకల్పానికి రైతులు హర్షం

### -మంత్రి అచ్చెన్నకు పలాస ఎమ్మెల్యే శీరీష కృతజ్ఞతలు



**పలాస, జూలై 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస లో ప్రతి చేనుకు నీరందించే సంకల్పానికి వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు బాసటగా నిలిచారని పలాస నియోజకవర్గ తొలి శాసన సభ్యురాలు గౌతు శిరీష అన్నారు. నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా సాగునరందక రైతులు అవస్థలు పడ్డారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే సమృద్ధిగా అన్నదాతకు సాగునీరు అందిందన్నారు. ఈ ప్రాంత రైతులందరి తరపున మంత్రి అచ్చెన్నకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కష్టాలను తొలగించేందుకు మంత్రి చూపిన చొరవ అభినందనీయమన్నారు. నిర్ణీత సమయం కంటే ముందే సాగునీటి జలాలు అందుబాటులోకి రావడంతో రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్టు మంత్రితో చెప్పారు. అంతకుముందు ఆయనకు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్ కుమార్, టీడీపీ నాయకులు దువ్వాడ శ్రీకాంత్, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా కొర్ల కన్నారావు, కొరికాన శంకరరావు, జనా అప్పారావు, తదితరులున్నారు.

# ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలి

### వెలుగు ఏపీడి

**పార్వతీపురం రూరల్, జూలై 31, మేజర్‌న్యూస్:** పి.ఎం. ఈ.జి.పి రుణాలు పొందేందుకు ఆసక్తి ఉన్నవారు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని వెలుగు ఇన్చార్జి ఏ పి డి వై సత్యం నాయుడు అన్నారు. వెలుగు కార్యాలయంలో ఏ పి ఎం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు తోపాటు దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యక్తిగత రుణాల కింద లక్ష రూపాయలు నుంచి 5 లక్షలు వరకు మంజూరు అవుతుందని, ఇందులో లబ్ధారుడు వాటా కింద లక్షకు 35 వేల రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని అలాగే సకాలంలో రుణాలను బ్యాంకులకు చెల్లించాలని సూచించారు. మండల విషయానికి వస్తే ఇప్పటివరకు 76 మంది దరఖాస్తు చేసుకున్నారని వీరికి సంబంధించి పూర్తి డాక్యుమెంట్ల పరీక్షలు నిర్వహించారు. అనంతరం బ్యాంకులో సుముఖత చూపిస్తే త్వరగా యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సిసి లతోపాటు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# జోరుగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**మధురవాడ, జూలై 31, మేజర్‌న్యూస్:** జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడంలో జనసేన 5వ వార్డు అధ్యక్షులు దేవర శివ కృషి అభినందనీయమని జనసేన భీమిలి నియోజవర్గ ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల అన్నారు. బుధవారం మారికవలసలో గల రాజీవ్ గృహకల్ప కాలనీలో ఏర్పాటు చేసిననే జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ స్టాల్ వద్ద సందీప్ పాల్గొని సభ్యత్వ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భీమిలి నియోజకవర్గం మొత్తంగా అత్యధికంగా 1230 సభ్యత్వాలు నమోదు చేయించిన ఘనత దేవర శివదని కొనియాడారు. పార్టీ అధిష్టానం ఏ బాధ్యత అప్పజెప్పినా వార్డు అధ్యక్షుడిగా వార్డులో ఉన్న నాయకులను, కార్యకర్తలను సమన్వయపరచుకుని తనద్కెన శైలిలో విజయవంతంగా పూర్తిచేస్తున్నారని అన్నారు. సభ్యత్వ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ దానివలన కార్యకర్తలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ వెయ్యికి పైగా నమోదు చేయడం భీమిలి నియోజకవర్గం మొత్తానికే దేవర శివ ఆదర్శమన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో పార్టీ ఏ బాధ్యత అప్పజెప్పినా ఇదే స్ఫూర్తితో కొనసాగించాలని ఆకాంక్షించారు. వార్డు అధ్యక్షులు దేవర శివ మాట్లాడుతూ ఇన్‌ఛార్జి సందీప్ నాయకత్వంలో మేమంతా ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నామని, ఆయన ఇచ్చిన భరోసాతో గతంలో కంటే ఇప్పుడు 1230 సభ్యత్వాలు చేసామని, రానున్న రోజుల్లో కూడా సందీప్ ప్రోత్సాహంతో మరిన్ని సభ్యత్వాలు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సభ్యత్వాల నమోదు ప్రక్రియకు కృషి చేసిన 5వ వార్డు జనసేన నాయకులకు, కార్యకర్తలకు, జన సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆదినారాయణ, సూరిబాబు, ఈశ్వరరావు, శివ, సంతోష్, సన్యాశిరావు, ఎర్రయ్య, రాజు, త్రినాధ్, నారాయణ, గణేష్, జగదీష్, వెంకటేష్, నరేష్, గోపి, శర్మ, చైతన్య, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయునికి ఘన వీడ్కోలు



**భీమునిపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయునిగా నిర్విరామంగా సేవలందించి పదవి విరమణ చేయబోతున్న ప్రధానోపాధ్యాయున్ని సన్మానించడం పూర్వజన్మ సుకృతమని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు(బుజ్జి రాజు) అన్నారు. భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీ ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నిడిగొట్టు అప్పారావుకు విద్యా కమిటీ చైర్మన్ బోని ఈశ్వర్ కుమార్, నాయకులు, గ్రామస్తులు, విద్యాకమిటీ సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికారు. ముందుగా పలువురు దుస్సాలువలు పూలగుచ్ఛాలుతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. బుధవారం పదవీవిరమణ చేయబోతున్న అప్పారావుకు సతీ సమేతంగా ఘన సన్మానం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ఎంఈఓ శివరాణి, ఎంపీటీసీ కోరాడ రమణ, టిడిపి సీనియర్ నాయకులు అనిల్ ప్రసాద్, మాజీ సర్పంచ్ బోని వెంకటరమణ, సాగిరాజు రాంబాబు తదితరులు పాల్గొని ప్రధానోపాధ్యాయుని సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు డిఏఎన్ రాజు(బుజ్జిరాజు) మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రధానోపాధ్యాయులు విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన వద్ద విద్యాభ్యాసం చేసిన విద్యార్థులెందరో ఉన్నత స్థాయికి చేరారన్నారు. వీరిని మిగతా విద్యార్థులు అనుసరించి పంచాయితీకి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు స్థానిక ప్రజలు సహాయ సహకారాలు అందించాలని తద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయుని శామ్యూల్ రాణి, విద్యా కమిటీ సభ్యులు ఎద్దు రమాదేవి, సత్యవతి, మంగవేణి భాగ్యశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**పలాస, జూలై 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండల పూండి గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన అనంతరం గోవిందపురం మాజీ పిహెచ్సి చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ కళాశాల చదివే ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, పలాస నియోజవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీషమ్మ ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని ఇక్కడ ఏయే సమస్యలు ఉన్నాయో వాటిన్నింటికి పరిష్కారం కృషి చేస్తానని అలాగే మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో గోవిందపురం మాజీ సర్పంచ్ సీపాన గోపి, కలకళాశాల ప్రిన్సిపల్, బోధన సిబ్బంది, కృష్ణార్జున టీం సభ్యులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో సీహెచ్ఓ సూరప్పడు ఆదర్శనీయం

### సీ.హెచ్.ఓ సూరప్పడుకి ఘనంగా పదవీ విరమణ సభ



**గుర్ల, జూలై 31, మేజర్‌న్యూస్:** సమాజ సేవయే పరమావధిగా నలభై ఏళ్లపాటు సీ హెచ్ ఓ గా విధులు నిర్వర్తించిన గుర్ల పి. హెచ్. సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరుగా పని చేసిన నక్కా సూరప్పడు వైద్య సిబ్బందితో పాటు అందరకీ ఆదర్శనీయమని ఎంపీడీఓ వెంకటరమణ వ్యాఖ్యానించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం సమావేశ భవనంలో గుర్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరుగా విధులు నిర్వహించి రిటైర్ అయిన నక్క సూరప్పడుకు పీ. హెచ్.సీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో ఒడుదొడుగులు ఎదుర్కొంటూ, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడంలో ఆయన ఆదర్శనీయమన్నారు. ముఖ్యంగా విధి నిర్వహణలో క్రమ శిక్షణ, సమయపాలన, పట్టుదల, అంకితభావంతో పని చేసే తత్వం , ఎదుగుతూపాటు ఒదిగే లక్షణాలల్లో ఆయనను చూసి నేర్చుకోవచ్చున్నారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ సూరప్పడు ఆసుపత్రికి వచ్చిన రోగులతో పాటు వైద్య సిబ్బంది ఆదర్శప్రాయమన్నారు. హెల్త్ సూపర్ వైజర్ ఉమా సభ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో ముందుగా సీ హెచ్ ఓ సూరప్పడు, కృప దంపతులకు దుస్సాలువ కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ పద్మావతి సన్మాన పత్రం అందజేశారు. అంబేద్కర్ ఇండియా మిషన్ విజయనగరం జిల్లా ఇంచార్జి అద్దూరి సీతబాబు, కన్వీనర్ కెల్ల భీమారావులు తమ ఎయిమ్ సంఘ సభ్యులతో కలిసి సన్మాన గ్రహీతకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, గుర్ల పీ హెచ్ సి వైద్యాధికారులు డా. చెన్నెజి, డా.కే శ్రీధర్, తెట్టంగి పీ హెచ్ సి వైద్యాధికారి డా.స్వప్న కుమారి,హెూమియోపతిక్, నేచురోపతి వైద్యాధికారులు డా. వెంకట మధు, డా.రజిత లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మూత్రంలో రక్తం హెచ్చరిక గుర్తులను విస్మరించవద్దు

### డాక్టర్ విజయ్ ఆదిత్య యాదరాజు, కన్సల్టెంట్ - రేడియేషన్ ఆంకాలజీ, క్యాన్సర్ సెంటర్, వైజాగ్

**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** బాత్రూంలో కనుగొన్న అంశాలు , ఆందోళనకు నిజమైన కారణం కావచ్చునని, కొన్ని పరిశోధనలు తీవ్రమైన అనారోగ్యం గురించి ఆందోళన కలిగించవచ్చు, అయితే అనేక రకాల వివరణలు ఉన్నప్పటికీ , కొన్ని ఇతర అంశాల కన్నా ఎక్కువగా ఉండవచ్చని గుర్తుంచుకోవడం ముఖ్యం అని నగరంలోని హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజీ, డాక్టర్ విజయ్ ఆదిత్య యాదరాజు తెలిపారు. వైద్యపరంగా హెమటూరియా అని పిలిచే, మూత్రంలో రక్తం పడటం , ఆశ్చర్యకరమైన ఆవిష్కరణ కావచ్చు. టాయిలెట్ బౌల్‌లో ఎరుపు రంగు కనిపించడం క్యాన్సర్ గురించి ఆందోళన కలిగిస్తుంది, అయితే మూత్రంలో రక్తం అనేక ఇతర కారణాలను కూడా కలిగి ఉంటుందని గుర్తుంచుకోవడం ముఖ్యం. అయితే, దీనిని ఎప్పుడూ విస్మరించకూడదు. అత్యంత సాధారణ కారణం : యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ ముఖ్యంగా మహిళల్లో మూత్రంలో రక్తం రావడానికి యూటీఐలు అతి సాధారణ కారణంగా నిలుస్తాయన్నారు. బాక్టీరియా మూత్రనాళంలోకి ప్రవేశించినప్పుడు మరియు మూత్రాశయం పైకి వెళ్లినప్పుడు ఈ ఇన్ఫెక్షన్లు సంభవిస్తాయి. బ్యాక్టీరియా కారణంగా మూత్రంలో ఎర్ర రక్త కణాల ఉనికికి దారితీస్తుంది. మూత్రవిసర్జన సమయంలో మంట, తరచుగా మూత్రవిసర్జన మరియు పెల్విక్ పెయిన్ వంటి లక్షణాలు యు టి ఐ ల కారణముగా తరచుగా కనిపిస్తాయన్నారు.. యుటిఐలకు మించి: పరిగణించవలసిన ఇతర కారణాలు మూత్ర మార్గంలో ఇన్ఫెక్షన్స్ అత్యంత సాధారణ సమస్య అయితే, ఇతర సమస్యలు కూడా ఉన్నాయి. కిడ్నీ స్టోన్స్, మూత్ర నాళాన్ని చికాకుపెడుతూ రక్తం మరియు పార్శ్వపు నొప్పి (దిగువ వెన్ను మరియు పొత్తికడుపు నొప్పి ) కి కారణమవుతుంది. ప్రోస్టేట్ పెరగటం , వృద్ధులలో చాలా తరచుగా కనిపించే సమస్య. ఇది మూత్రనాళంపై ఒత్తిడి తీసుకువచ్చి మూత్రంలో రక్తానికి దారితీయవచ్చునన్నారు. చివరగా, తక్కువ అవకాశం ఉన్నప్పటికీ, నొప్పిలేకుండా మూత్రంలో రక్తం మూత్రాశయ క్యాన్సర్‌కు సంకేతం కావచ్చు, ఇది రక్తం పడినప్పుడల్లా వైద్య పరీక్షలను కోరడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. వైద్యుడిని ఎప్పుడు చూడాలి మీ మూత్రంలో రక్తం పడితే, హెచ్చరిక సంకేతాలుగా భావించి, వైద్య సహాయం తీసుకోవడం ఆలస్యం చేయవద్దు: మూత్రవిసర్జన సమయంలో నొప్పి, తరచుగా మూత్రవిసర్జన, ముఖ్యంగా రాత్రిపూట మూత్రవిసర్జనలో ఇబ్బంది, కటి నొప్పి (మహిళల్లో), పార్శ్వపు నొప్పి (వెనుక మరియు పొత్తికడుపు) లేదా మూత్రంలో రక్తం గడ్డకట్టడం కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. ఏదైనా అంతర్లీన పరిస్థితికి ముందస్తు రోగ నిర్ధారణ మరియు చికిత్స అవసరం. మీ వైద్యుడు మీ వైద్య చరిత్ర గురించి అడగవచ్చు మరియు శారీరక పరీక్ష చేస్తారు. మూత్ర పరీక్ష ద్వారా రక్త కణాలు, తెల్ల రక్త కణాలు (ఇన్ఫెక్షన్‌ను సూచిస్తాయి) లేదా ఇతర అసాధారణతలను గుర్తిస్తారు. కనుగొన్న వాటిపై ఆధారపడి, సిస్టోస్కోపీ (మూత్రాశయం యొక్క దృశ్య పరీక్ష) లేదా ఇమేజింగ్ పరీక్షలు వంటి తదుపరి పరిశోధనలు సిఫార్సు చేయబడవచ్చునన్నారు. మీ ప్రమాదాన్ని తగ్గించడం ఆరోగ్యకరమైన అలవాట్లను అభ్యసించడం వల్ల మూత్రంలో రక్తాన్ని కలిగించే పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. టాక్సిన్స్ మరియు ఇతర సమస్యలను బయటకు పంపడానికి అధికంగా నీటిని త్రాగాలి మంచి పరిశుభ్రతను పాటించాలి, ముఖ్యంగా మహిళల్లో, మూత్రనాళంలోకి బ్యాక్టీరియా రాకుండా ముందు నుండి వెనుకకు తుడవడం అలవాటు చేసుకోవాలి. మీ మూత్రాన్ని ఎక్కువసేపు నిలుపుకోవద్దు మొత్తం మూత్ర నాళాల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి పండ్లు, కూరగాయలు మరియు తృణధాన్యాలు సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోండి చివరగా, ధూమపానానికి దూరంగా ఉండండి, ఎందుకంటే ఇది మూత్రాశయ క్యాన్సర్‌కు ప్రమాద కారకం కావొచ్చు. ముందస్తు గుర్తింపు కీలకం మూత్రంలో రక్తం ఆందోళనకు కారణం కావచ్చునని చెప్పారు.

## దోమల నివారణ మందు పిచికారి

### -మండల కేంద్రంలో పలుచోట్ల పిచ్చి మొక్కలు తొలగింపు

### -సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి వెల్లడి



**గరుగుబిల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో దోమల ను నివారించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఈమేర కు గ్రామపంచాయతీ పరిధిలోని ఆయా వీధులలోని పక్కా కాలువ ల్లో దోమల నివారణ మందును పిచికారి చేయడం జరుగుతుందని గ్రామపంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి తెలిపారు. పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా గ్రామ పంచాయతీలో ఇప్పటికే పలు వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలను తొలగించడం జరిగింద న్నారు. అదేవిధంగా గ్రామపంచా యతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రస్తుతం దోమల నివారణకు సంబంధించి దోమల నివారణ మందును పిచికారి చేయించడం జరుగుతుందని తెలిపారు.

## కోర్టు సముదాయంలో సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి శ్రీధర్‌కు వినతి పత్రం



**నర్సీపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ఇటీవల నూతనంగా ఎన్నికైన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెట్టా ప్రభాకర్, కార్యదర్శి ఆనిమిరెడ్డి శివకృష్ణ కోర్టు సముదాయం లో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నియామకం, కోర్టు రెండవ అంతస్తుకు త్వరితగతిన అనుమతులు, మహిళ న్యాయవాదులకు వసతి వంటి అంశాల పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె.కృష్ణ మోహన్, స్థానిక బార్ వైస్ ప్రెసిడెంట్ కోసూరు అప్పలనాయుడు, మాజీ కార్యదర్శి లోకా లోవ రాజు, కె.వి రమణ. వి. గోవింద రావు తది తరులు పాలుగగున్నారు.

## తహసిల్దార్‌గా భుజంగరావు బాధ్యతలు స్వీకరణ

### -ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### -ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యలపై ప్రత్యేక దృష్టి



**గరుగుబిల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** మండల తహసిల్దార్ గా మరడాన భుజంగరావు బుధవారం బాధ్యతలు స్వీకరించా రు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా విశాఖప ట్నం జిల్లా నుంచి వచ్చిన తహసిల్దా ర్ కె జయ తిరిగి సొంత జిల్లాకు వెళ్లిన నేపథ్యంలో మండల నూతన తహసిల్దార్ గా భుజంగరావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన భుజం గరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అదే విధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నూతన తహసిల్దారు గా బాధ్యతలు స్వీకరించిన భుజంగరావుకు మండల రెవెన్యూ పరిశీలకులు మండంగి కృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ నిషేధంపై ఉద్యమం ప్రారంభించిన వాకర్స్ క్లబ్

### నారసంచులను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**నర్సీపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ నిషేధం పై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి అనే ఉద్దేశంతో నర్సీపట్నం వాకర్స్ క్లబ్ చేపట్టిన ప్లాస్టిక్ నిషేధం ఉద్యమంలో భాగంగా నార సంచులను ప్రదర్శించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు వాకర్స్ క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. వాకర్స్ క్లబ్ చేపట్టిన ఉద్యమం అభినందనీయం అని స్పీకర్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు మట్టిలో కలవాలంటే వందల సంవత్సరాలు పడుతుంది. అందువల్ల వాతావరణం కలుషితం అవుతుంది. వీటిని తిన్న పశువులు అనారోగ్యం పాలవుతున్నాయి అని. వాటి నుంచి వచ్చే పాలు తాగిన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు కావున ఈ విషయాన్ని ప్రజలందరూ ఉద్యమంలో పాల్గొని ప్లాస్టిక్ నిషేధం కోసం అందరూ సమిష్టి కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను పరిగణలోకి తీసుకొని ప్లాస్టిక్ వినియోగాన్ని వదిలేయాలి అని అన్నారు . ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. భవిష్యత్తులో అందరూ నార సంచులనే వినియోగించాలి అని అన్నారు . ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మెంటాడ నూతన తహసిల్దార్‌గా కొరడ శ్రీనువాసు



**మెంటాడ, జూలై 31, మేజర్‌న్యూస్:** మండల తాసిల్దారుగా బాధ్యత స్వీకరించిన శ్రీనువాసు మంగళవారం మండల ఉపతాసిల్దార్ వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రెవిన్యూ సిబ్బంది సచివాలయం సిబ్బంది వీరంతా శుభాకాంక్షలు తెలిపారు.. డిప్యూటీ తహసిల్దార్ వీఆర్వోలు సర్వీస్ ఆయను పుష్పగుచులతో ఆహ్వానించారు. తహసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అంకిత భావం చూపిస్తానని మంచి పేరు తెచ్చుకునేలా పని చేస్తాను ఆయన అన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ



**పలాస, జూలై 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో విజయనగరం జోనల్ సెక్రటరీ బీకే మూర్తి, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ భానుమూర్తి బుధవారం పలాస నియోజకవర్గ తొలి శాసన సభ్యురాలు గౌతు శిరీష కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, దుస్సాలువతో సత్కరించారు. ఆమెను కలసిన వారిలో, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు త్రినాధ్, కార్యదర్శి దశరథుడు, పలాస డిపో నాయకులు దిలీప్ కుమార్, ఎం. ఎ. రాజు, జీకే రాజు, ఎమ్మెస్ నారాయణ, పీఎల్ నారాయణ పలాస తదితరులున్నారు.